# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 08 జనవరి 2025 Digital Edition






## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు
# మోగిన నగారా

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. ఢిల్లీలో 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.. మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ డిల్లీ అసెంబ్లీ ఎన్నికల వివరాలను వెల్లడించారు..ఢిల్లీలోని మొత్తం 70 స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే దశలో ఓటింగ్ నిర్వహించనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఢిల్లీలో ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చినట్టు ఈసీ ప్రకటించింది.ఈనెల 10వ తేదీన ఢిల్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుంది. ఫిబ్రవరి 17వ తేదీ వరకు నామినేషన్ల గడువు విధించారు. ఈనెల 20వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు.ఢిల్లీలో ప్రస్తుతం 1 కోటి 55 లక్షల మంది ఓటర్లు ఉన్నారని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. 83 లక్షలకు పైగా పురుష ఓటర్లు ఉండగా, 71.74 లక్షలకు పైగా మహిళా ఓటర్లు ఉన్నారు. ఈసారి ఢిల్లీలో భారీ ఎత్తున ఓటింగ్ జరిగే అవకాశం ఉందని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఈ ఏడాది ఇదే తొలి ఎన్నికలని.. యువత ప్రజాస్వామ్యంలో తమ వంతు పాత్ర పోషించాలంటూ కోరారు.

## రెండేళ్లలో నక్సలిజాన్ని
# లేకుండా చేస్తాం



ప్రజా గొంతుక డెస్క్ చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో నక్సల్స్ దుశ్చర్యకు పాల్పడ్డారు. సోమవారం(జనవరి 05) బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఐఈడీ పేలుళ్లకు పాల్పడ్డారు.ఘటనలో 8 మంది జవాన్లతో పాటు ఓ సివిల్ డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) జవాన్లు ఉన్నారు. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా స్పందించారు.సైనికుల త్యాగం వృథా కాదన్న అమిత్ షా .. 2026 మార్చి నాటికి భారత్ నుంచి నక్సలిజాన్ని కేంద్రం నిర్మూలిస్తుందని ఎక్స్(%ঙ%)లో పోస్ట్ చేశారు.”బీజాపూర్ (ఛత్తీస్‌గఢ్)లో జరిగిన ఐ ఈ డిపేలుడులో డీఆర్‌జీ సైనికులు మరణించారనే వార్త నాకు చాలా బాధ కలిగించింది. వీర జవాన్ల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ బాధను మాటల్లో చెప్పలేం, కానీ మన సైనికుల త్యాగం వృథాకాదని నేను మీకు భరోసా ఇస్తున్నా.. 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని భారత భూభాగం నుంచి పూర్తిగా నిర్మూలిస్తాం..” అని అమిత్ షా అన్నారు.




# నేను చెబుతున్న విషయాన్ని రాసి పెట్టుకోండి

ప్రజా గొంతుక డెస్క్ నేను చెబుతున్న విషయాన్ని రాసి పెట్టుకోండి’ అంటూ తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ట్వీట్ చేశారు. తన పునరాగమనం ఎదురుదెబ్బ కంటే శక్తిమంతంగా ఉంటుందని చెప్పుకొచ్చారు.అసత్యాలు తనను విచ్ఛిన్నం చేయలేవని అన్నారు. ఇతరులు చేస్తున్న వ్యాఖ్యలు తనను వెనక్కి తగ్గేలా చేయలేవని చెప్పారు.వారి చర్యలు తన విజన్‌ను మరుగునపర్చలేవని కేటీఆర్ అన్నారు. తనపై చేస్తున్న వ్యాఖ్యలు తనను మౌనం వహించేలా చేయలేవని తెలిపారు. నేటి అడ్డంకులే రేపటి విజయానికి దారులు వేస్తాయన్నారు. సత్యం కాలంతో పాటు ప్రకాశిస్తుందని చెప్పారు. తనకు న్యాయవ్యవస్థపై గౌరవం ఉందని, న్యాయం గెలుస్తుందని తన అపార నమ్మకమని తెలిపారు. సత్యం కోసం తన పోరాటం కొనసాగుతుందని అన్నారు. త్వరలో ప్రపంచానికి ఈ విషయం తెలుస్తుందని తెలిపారు.

కాగా, తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ కు ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ఫార్ములా ఈ-కారు రేసు కేసులో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా, దాన్ని హైకోర్టు కొట్టివేసింది. దీంతో కేటీఆర్‌ను అరెస్టు చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. దీంతో కేటీఆర్ చేసిన ట్వీట్ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఎవడయ్యా తెలుగు మహాసభలు పెట్టినోడు




ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ నోవాటెల్ హోటల్‌లో ఏర్పాటైన ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎదురైన చేదు అనుభవం పట్ల అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడుతున్నారు.మహాసభల నిర్వాహకులు, యాంకర్‌పై విమర్శలు గుప్పిస్తోన్నారు.రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విషయం తెలిసిందే. దీనికి యాంకర్‌గా వ్యవహరించారు నటుడు బాలాదిత్య. సభా ప్రాంగణంలో రేవంత్ రెడ్డి అడుగు పెట్టిన సందర్భంగా ఆయనకు స్వాగతం పలికారు యాంకర్. ఆ సమయంలో మన ప్రియతమ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ కిరణ్ కుమార్ గారు.. అంటూ పలికారు.ఇది అక్కడున్న వారిని షాక్‌కు గురి చేసింది. దీనికి సంబంధించిన ఓ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రేవంత్ రెడ్డికి బదులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరును పలకడం పట్ల తీవ్ర దుమారానికి దారి తీసినట్టయింది.ఈ ఘటన పట్ల కాంగ్రెస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్నారు. తాజాగా భువనగిరి లోక్‌సభ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డి పేరును మార్చి చెప్పడం వెనుక కుట్ర ఉందంటూ అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల కాంగ్రెస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్నారు. తాజాగా భువనగిరి లోక్‌సభ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డి పేరును మార్చి చెప్పడం వెనుక కుట్ర ఉందంటూ అనుమానాలను వ్యక్తం చేశారు. తెలుగు మహాసభలు పెట్టిన వాళ్లకు బుద్ధి లేదా?, యాంకర్‌కు ముఖ్యమంత్రి ఎవరో కూడా తెలియదా? అంటూ నిప్పులు చెరిగారు.ఎవడయ్యా తెలుగు మహాసభలుపెట్టినోడు.. బుద్ధి లేదా?.. యాంకర్ అనేటోడికి చదువు రాదా? అని చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎవరో తెలియనివాడు యాంకర్ కూడా అవుతాడా?, బాధ్యత లేదా?.. అంటూ ధ్వజమెత్తారు



# బిజెపి పథకాలు కాంగ్రెస్ ప్రచారాలు. మండల ప్రధాన కార్యదర్శి పూరెల్ల శ్రీకాంత్ గౌడ్-

ప్రజా గొంతుక న్యూస్/రామడుగు

భారతీయ జనతా పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారాలు చేసుకుంటూ పబ్బం కడుతుందని మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పూరెల్ల శ్రీకాంత్ గౌడ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి పీఎం ఆవాస్ యోజన గృహాలను ఇందిరమ్మ ఇండ్లుగా ప్రచారం చేస్తూ న్నారని, వివిధ రకాల కేంద్ర పథకాలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అట్టి పథకాలను ప్రచారం చేస్తుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ఐటీ సెల్ కన్వీనర్ మారిశెట్టి జయంత్, మత్య సెల్ అధ్యక్షుడు బొజ్జ తిరుపతి, బూత్ అధ్యక్షులు కడారి శ్రీను,రాగం కనకయ్య, ఉత్తెం కనకరాజు,న్యాయవాది ఎడవల్లి రాహుల్, శ్రీసాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన ఉపాధ్యాయురాలు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని పనికర యు పి ఎస్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు , పి అరుణ ,సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పాఠశాలలోని 12 మంది విద్యార్థిని విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ చిన్న కార్యక్రమం నా కుటుంబ సభ్యులకు చేసినట్టుగా చాలా సంతోషంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు సావిత్రిబాయి ని ఆదర్శంగా తీసుకుంటే అందరూ మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారుకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుకన్య, ఉపాధ్యాయులు కొమురవెల్లి వెంకటేశ్వర్లు, డి మహేందర్, తదితరులు పాల్గొన్నారు

# బదంగ్ పేట్ 28వ డివిజన్ లోని కాలనీల్లో డ్రైనేజ్ సమస్యలపై సూర్ణగంటి అర్జున్ చర్యలు



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

బదంగ్ పేట్ 28వ డివిజన్ లోని శ్రీకృష్ణ కాలనీ, మాతృశ్రీ నగర్ కాలనీ, మరియు జనప్రియ కాలనీ లో మిగిలిన డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించేందుకు బదంగ్ పేట్ కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ కాలనీవాసులను అడిగి తెలుసుకొని, కావలసిన బడ్జెట్ ఎస్టిమేట్ ని సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, “అడుగని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న కార్పొరేటర్ ఉండడం మాకు ఎంతో అదృష్టం. వారి సేవలను ఎల్లప్పుడూ మేము కచ్చితంగా మద్దతిస్తాం” అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్,ఆమడపురం రాజు గౌడ్ గిరి, ఫరీద్, శేఖర్, రవి కాంత్ రెడ్డి, ప్రసాద్, అనిల్, శర్మ, సాయి తేజ, గోపాల్, చారి మరియు ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ చర్యలు, కాలనీల్లో మిగిలిన డ్రైనేజ్ సమస్యలను తీర్చేందుకు మౌలిక వసతులను అందించే కీలక అడుగులు వేయడమే కాకుండా, స్థానిక ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు అనుకూలంగా మారనున్నాయి.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన తాహసిల్దార్ .ఎస్సై

వలిగొండ జనవరి 7 ప్రజా గొంతుక ప్రతినిధి.



సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ ను వలిగొండ తాహసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎస్సై వి యుగేందర్ గౌడ్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్నది సూర్య దినపత్రిక అని అన్నారు ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సూర్య దినపత్రిక ముందుందన్నారు ఈకార్యక్రమంలో తాహసిల్దార్ కార్యాలయం అధికారులు పోలీసు సిబ్బంది జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ సూర్య రిపోర్టర్ నాగేల్లి వలి విజన్ ఆంధ్ర రిపోర్టర్ పాలోజు రాజయ్య ప్రజా దర్బార్ రిపోర్టర్ గన్నెబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ రాష్ట్ర కార్యాలయం పై దాడి హేయమైన చర్య -

కాంగ్రెస్ కార్యకర్తల దాడిపై ఖండించిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరిభూపాలాచారి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



బీజేపీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లు రువ్వడం వంటి హేయమైన చర్యను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరిభూపాలాచారి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి, ఇలాంటి దాడులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ రౌడీయిజాన్ని ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ప్రతిపక్షాల గొంతును నొక్కేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు చేస్తూ, భూపాలాచారి ఈ ఘటనపై ప్రజలకు న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్యానికి ముప్పుగా ఇలాంటి చర్యలను నిరసించారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పాము గోపాల్ రెడ్డి, పోలిపోగు వెంకటయ్య లకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో. తహసిల్దార్ ఆజాం అలీ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్,కొండారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపిశెట్టి సుదర్శన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భాస్కర్ గౌడ్, తిప్పిశెట్టి కరుణాకర్,సీనియర్ నాయకులు గంటెల లింగం ముదిరాజ్, రావుల పెంటయ్య ముదిరాజ్,గ్రామ ప్రముఖులు అనసూయమ్మ, భీమయ్య, గోపాల్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం ద్వారా ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ పథకం ద్వారా సామాజిక న్యాయానికి తోడ్పాటు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఉచిత భోజన సౌకర్యం -ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదర్శంగా నిలుస్తూ

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన సొంత ఖర్చులతో ప్రతి రోజు 800 మంది ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా భోజనాన్ని అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయన విద్యార్థులకు శారీరక మరియు మానసిక శక్తి పెంపొందించడంలో సహాయపడటమే కాకుండా, విద్యా ప్రాముఖ్యతను వ్యక్తం చేస్తూ విద్యార్థులకు ప్రోత్సాహకరంగా మారుతున్నారు. విద్యార్థుల హితాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆహారం పౌష్టిక విలువలతో, శుభ్రతతో కూడి అందించడాన్ని ఆయన ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ నిస్వార్థ సేవ రాష్ట్రంలో ఇతర నాయకులకు ఆదర్శంగా నిలుస్తోంది. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రశంసిస్తూ, ఈ కార్యక్రమం విద్యకు ఆయన కట్టుబాటును ప్రదర్శిస్తోందని తెలిపారు. అభినందనల వర్షం కురుస్తున్న ఈ కార్యక్రమం స్థానికంగా పెద్దగా ప్రాచుర్యం పొందింది.

# సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ అభివృద్ధిపై సమావేశం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా :జనవరి: 07



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై ఇరిగేషన్ మరియు లిఫ్ట్ ఇరిగేషన్ అభివృద్ధి కార్యక్రమాల పైన కృష్ణ రివర్ బోర్డు సభ్యులతో నీటిపారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి,నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ,నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు , కుందూరు జై వీర్ రెడ్డి, మరియు నీటిపారుదల అధికారులతో జల సౌధాలు సమావేశం నిర్వహించడమైనది


# ఉద్యమకారులకలనెరవేరేనా?

ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేదెప్పుడు

భువనగిరి జనవరి 7 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారుల కలనెరవేరేన అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంఘీశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం ఎందుకు ఆలస్యం జరుగుతుందోనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీ 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి హామీ నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీ పై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన అన్నారు త్యాగాలు ఉద్యమకారులు లేనిదే రాష్ట్రం రాలేదు అనేది గుర్తించుకోవాలని అలాంటి త్యాగాలు చేసిన వారిని నిర్లక్ష్యం చేయడం తగదని ఆయన అన్నారు




# మహాత్మా గాంధీ యూనివర్సిటీలో గొడ్డు కారంతో టిఫిన్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )నల్గొండ జిల్లా :జనవరి: 07

నల్గొండ జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలోని కృష్ణవేణి హాస్టల్లో మంగళవారం ఉదయం ఆడ పిల్లలకు గొడ్డు కారంతో టిఫిన్ పెట్టడం, ఫుడ్ సెక్షన్ వారితో విద్యార్థునిలు వాగ్వాదానికి దిగడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాన్ని అనేకమార్లు యూనివర్సిటీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని విద్యార్థినులు వాపోయారు. దీనిపై మహాత్మా గాంధీ యూనివర్సిటీ విసి ఖాజా అల్తాఫ్ హుస్సేన్ స్పందించారు. మెస్ లో టైం టేబుల్ ప్రకారం నాణ్యత కలిగిన ఆహారమిస్తున్నామని, రోజువారీగానే ఈరోజు కూడా టిఫిన్ లో బోండా, ఇడ్లీ పెట్టడంతో విద్యార్థులు కారం, ఇవ్వమని అడగడంతో మేస్ సిబ్బంది కారం ఇచ్చారని, కావాలని విద్యార్థులు కొందరు ఫోటోలు తీసుకొని సోషల్ మీడియా మార్గమధ్యంలో పెట్టడంతో వైరల్ అయిందని, ఈ విషయంపై పూర్తిస్థాయి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని క్యూ న్యూస్ కి తెలిపారు.

# గురుదేవ్ విద్యాలయం లో ఆడపిల్లల ఆరోగ్య పరిరక్షణ పై అవగాహనా కార్యక్రమం.

ప్రజా కొత్త న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మన గురుదేవ్ విద్యాలయంలో హై స్కూల్ విద్యార్థినుల కు,డా. పూజ (బి. హెచ్. ఎం. ఎస్ ఆయుషి హొమియో) చే డా. హారిక (సి. ఎ. ఎస్)చే అవగాహనా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం లో డాక్టర్లు హై స్కూల్ విద్యార్థినులతో మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం గురించి, వ్యక్తిగత పరిశుభ్రత కు తీసుకోవలసిన జాగ్రత్తలు,పీరియడ్స్ సమయంలో ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అని, సరియైన మంచినీరు తాగకపోవడం వల్ల ఏర్పడే సమస్యలు,జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల భవిష్యత్ లో వచ్చే అనర్థాలు ఎంతో వివరం గా తెలియజేశారు. విద్యార్థినులు అడిగిన సందేహాలను నివృత్తి చేసారు. ప్రధానోపాధ్యాయులు హెచ్. జి. వి. ప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాలకు వచ్చి పిల్లలకు ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన కల్పించి నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ - లింగంధన గ్రామానికి చెందిన కాదుగుల చంద్రమ్మకు చెక్కు అందజేత

కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు పెద్ద ఆసరా కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా, లింగంధన గ్రామానికి చెందిన కాదుగుల చంద్రమ్మకు కళ్యాణలక్ష్మి చెక్కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ, కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు పెద్ద ఆశ్రయంగా మారిందని, ఇది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని విశ్వాసం వ్యక్తం చేశారు. కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి బండెల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయాలను పక్కన పెట్టి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు..రెవెన్యూ మండల అధికారి (ఆర్ఐ)మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం,కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,సీనియర్ నాయకుడు కరుణాకర్ రెడ్డి,గ్రామ నాయకులు కనుగుల భాస్కర్,ఇతర గ్రామాలకు చెందిన,నాయకులు,కళ్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు పెద్ద మద్దతుగా నిలుస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. సంక్షేమ పథకాల ద్వారా పేదల సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఇండస్ట్రీయల్ హబ్ తో యువతకు ఉద్యోగ అవకాశాలు

దశ మారనున్న వేంపల్లి గ్రామం భూ నిర్వాసితులతో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మంగళవారం





వేంపల్లి గ్రామం ఇండస్ట్రీ యల్ హబ్ మారడం వల్ల పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు పద్మనాయక ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన భూదాతలతో సమావేశం నిర్వహించి భూములను ఇండస్ట్రియల్ హబ్ కోసం స్వచ్ఛందంగా ఇస్తున్నట్లు భూ యజమానులు తెలిపారు. ఈసందర్భంగా ప్రేమ్ సాగర్ రావు వారికి కృతజ్ఞతలు తెలిపారు. భూములను ఇచ్చిన వారికి పరిహారం నెలలోపు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఎకరానికి పదమూడున్నర లక్షలు పరిహారంగా చెల్లిస్తామని తెలిపారు. పరిహారంతో పాటు దసరా నాటికి అన్ని సౌకర్యాలతో ఇల్లు నిర్మించి అప్పగిస్తానని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటు తర్వాత భూనిర్వాసితుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని ఎల్లంపల్లి నిర్వాసితులకు ఇప్పటికి పరిహారం అందలేదని గుర్తు చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధి విషయంలో ఎవరు అడ్డుపడిన సహించబోమని స్పష్టం చేశారు. విపక్షాలు అభివృద్ధి ని అడ్డుకోవాలనే కుట్ర పన్నాయని ఆరోపించారు. బీజేపీ వ్యాపార పార్టీ ఓట్ల కోసం మతం జపం చేస్తుందని బీఆరెస్ దుకాణం మూతపడిందని అన్నారు. బీఆరెస్ పదేళ్లు అధికారంలో ఉన్నా ప్రజలకు ఏమి చేయలేక పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో కి వచ్చిన అభివృద్ధి , సంక్షేమం కు కృషి చేస్తోందని అన్నారు. ప్రజల కు మాట ఇచ్చానంటే ఎట్టిపరిస్థితుల్లో తప్పనని తప్పితే పదవికి రాజీనామా చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వికలాంగుల వినూత్న నిరసన

వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి.వికలాంగుల సంక్షేమానికి 3000 కోట్ల నిధులు కేటాయించాలి.
తెలంగాణ అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరచాలిస్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి.
గిద్దె రాజేష్ – రాష్ట్ర అధ్యక్షుడుప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీని అమలు చేయకపోవడంపై భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మోతే మండలం బుర్కచర్ల గ్రామంలో, మెడపై కత్తి పెట్టుకొని వికలాంగులు వినూత్న నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో గిద్దె రాజేష్ మాట్లాడుతూ, “సంవత్సరం పూర్తయినా వికలాంగుల సంక్షేమ శాఖ ప్రత్యేకంగా గుర్తించకపోవడం విచారకరమైన విషయం” అని అన్నారు.వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి.వికలాంగుల సంక్షేమానికి 3000 కోట్ల నిధులు కేటాయించాలి.తెలంగాణ అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరచాలి.స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి.సంఘం సభ్యులు ముఖ్యమంత్రిని హెచ్చరిస్తూ, హామీలను నెరవేర్చకపోతే మరింత పెద్ద స్థాయిలో ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులుకొల్లూరి ఈదయ్య బాబు – రాష్ట్ర ఉపాధ్యక్షుడు,గోగుల శేఖర్ రెడ్డి – సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు,పేరెల్లి బిక్షం – బుర్కచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడుఉప్పునూతల నరసయ్య – సంఘం జిల్లా సీనియర్ నాయకుడు,జంజిరాల సుధాకర్ – సంఘం జిల్లా సీనియర్ నాయకుడు,పిడమర్తి సైదులు – సంఘం మండల అధ్యక్షుడుమహిళా నాయకులు వీరమ్మ, బుల్లి తదితరులు.వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన ఈ ఆందోళన, వారి హక్కుల కోసం కొనసాగుతున్న పోరాటానికి మరో ఉదాహరణగా నిలిచింది.

# గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం - కొందుర్గు ప్రీమియర్ లీగ్ జెర్సీలను ఆవిష్కరించిన బిఆర్ఎస్ నాయకులు రవీందర్ యాదవ్

.మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయం ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




గ్రామీణ క్రీడాకారులకు ప్రత్యేక గుర్తింపు ఇస్తామన్న బీఆర్ఎస్ యువనాయకుడు రవీందర్ యాదవ్, మంగళవారం షాద్ నగర్ బీఆర్ఎస్ కార్యాలయంలో కొందుర్గు ప్రీమియర్ క్రికెట్ లీగ్ జెర్సీలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభతో రాష్ట్రానికి ప్రత్యేక గౌరవం తీసుకురావాలని, క్రీడలతో ఆరోగ్యంతో పాటు ఐక్యత కూడా పెరుగుతుందని తెలిపారు. ఆయన నేటి తరం యువత క్రీడలతో పాటు విద్యలో రాణించాలన్న ఆశయం వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయంతో ఈ జెర్సీలు అందజేయడం జరిగిందని రవీందర్ యాదవ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి యేటా క్రికెట్ పోటీలు నిర్వహించడం ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,మాజీ ఎంపీటీసీ గోపాల్,పీఎ క్యాస్ డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్,బీఆర్ఎస్ యూత్ వింగ్ నేతలు కంది రాఘవేందర్ గౌడ్, చీపిరి సాయి యాదవ్, గుడ్డు యాదవ్,కాట్న ఆంజనేయులు, దుమ్మని నవీన్, సాయి, సచిన్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తదితరులు.ఈ జెర్సీ ఆవిష్కరణతో కొందుర్గు క్రికెట్ టోర్నమెంట్ మరింత ప్రాచుర్యం పొందుతుందని, గ్రామీణ క్రీడాకారులు ప్రోత్సాహం పొంది తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశాలు సృష్టించుకోవాలని నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం సమాజంలోని ఐక్యతను పెంపొందిస్తుందని కార్యక్రమం ముగింపు సందర్భంగా పేర్కొన్నారు.

# తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభల విజయానికి సహకరించాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పిలుపు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21 మరియు 22 తేదీలలో విజయవంతంగా నిర్వహించడానికి సమష్టిగా కృషి చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు మంగళవారంఉదయం ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర ఆహ్వాన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభల్లో ప్రాముఖ్యంగా చర్చించి, భవిష్యత్తులో అవసరమైన ఆందోళనల ద్వారా వారి హక్కులను కాపాడేందుకు ఏఐటియుసి కట్టుబడి ఉందని తెలియజేశారు.మహాసభల ముఖ్యాంశాలు:భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి సమగ్ర చర్చలు.కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాటాలు నిర్వహించేందుకు కార్యాచరణ.మహాసభలకు సిపిఐ రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య, ప్రొఫెసర్ తో పాల్గొననున్నారు.సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు..జిల్లా అధ్యక్షుడు కే. రామస్వామి,వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే. చందు యాదవ్,ఎం. శ్రీను, వడ్ల సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న, హరి సింగ్ నాయక్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాతరాజు నరసింహ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి,సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, కేతరాజు నరసింహ,సక్రు నాయక్, దాసరి ప్రసాద్, చంద్రబాబు, బాబురావు.ఈ సమావేశంలో మహాసభలను విజయవంతం చేయడంలో అవసరమైన చర్యలు, కార్యాచరణ ప్రణాళికలపై చర్చలు జరగడంతో పాటు, కార్మికుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇచ్చే దిశగా పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు.

# చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరించండి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణంలో ఎన్ ఎచ్ 65 జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న వందలాది చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొన్నదని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డిఅన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ సుమారు 400 కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీదిన పడే పరిస్థితి ఉంది ఇప్పటికే సర్వీస్ రోడ్డులో డ్రైనేజ్ నిర్మాణంతో దుమ్ము దూళి పెరిగి వారి ఆరోగ్యం విషమంగా తయారవుతుందని వెంటనే అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణ సముదాయాన్ని పూర్తి చేసి మరియు మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న కాలి స్థలమును చిరు వ్యాపారులకు కేటాయించి వారిని ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. సరియైన స్థలం లేనందున పశువుల సొంత వ్యాపారం తగ్గి నందున సంతను మరొక ప్రభుత్వ స్థలానికి మార్చవలసిందిగా కోరుచున్నాము. చిరు వ్యాపారుల పరిస్థితి అత్యవసరంగా భావించి వారికి వెంటనే స్థలాలు కేటాయించాలని విన్నపించుకుంటున్నామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి రమణ గోని శంకర్ ఛీకూరీ వెంకటేశం కరిమీకొండ అశోక్ కట్ట కృష్ణ పురుషోత్తం చినుకని మల్లేష్ యాదవ్ భక్తుల జంగయ్య గౌడ్ భాస్కరాచారి గొడుగు యాదయ్య గౌడ్ దిండు భాస్కర్ నల్ల శివప్రసాద్ చిరంజీవి శ్రీధర్ బాబు నామని నాగేష్ గంజి శేఖర్ ఇన్ శంకరయ్య ఎం పద్మ బుడ్డ సురేష్ వినయ్ నరేష్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్లిన టీచర్లకు ఘన సన్మానం.

ప్రజా గొంతుక న్యూస్/కాల్వశ్రీరాంపూర్



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసి, ఇటీవల బదిలీపై వెళ్లిన ముగ్గురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులను ఎస్సీ కాలనీ పాఠశాల సిబ్బంది, ఎంఈఓ సిరిమల్ల మహేష్, కాంప్లెక్స్ హెచ్.ఎం. సునీత, పిల్లలు, వారి తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఈర్ల సమ్మయ్య, ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమతలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోయల్కర్ స్వప్న, మాధవి, చెన్నూరి భారతి, శైలజలు, తూండ్ల అరుణ కిరణ్ లు పూలమాలలు, శాలువాలు, మేమంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, జెడ్పిహెచ్ఎస్ కాల్వశ్రీరాంపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం నరెడ్ల సునీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూతపడే స్థితిలో ఉన్న ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాలను ఈర్ల సమ్మయ్య దాతల సహకారంతో పాటు తన సొంత డబ్బులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి, అన్ని విధాల పాఠశాలను అభివృద్ధి చేశారన్నారు. ఎస్సీ కాలనీ పాఠశాలను అందంగా, ఆకర్షణీయంగా తయారు చేయడమే కాకుండా 11 ఏళ్ల పాటు అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తూ పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఈర్ల సమ్మయ్యను వారు అభినందించారు. ఎస్సీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా మిగతా ఉపాధ్యాయుల సమన్వయంతో పిల్లల్ని జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు పంపించి ప్రధాన స్థానంలో నిలిచేలా చేశారని ఈ సందర్భంగా వారు ఈర్ల సమ్మయ్య చేసిన సేవలను కొనియాడారు. అలాగే విజయలక్ష్మి, సమతలు పాఠశాల పిల్లల్ని తమ కన్నబిడ్డల్లాగా చూసుకునేవారని, వారికి చక్కటి విద్యను అందించారని అన్నారు. పాఠశాల పిల్లలు చేసిన నృత్యాలు పలువురుని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహేష్, కాంప్లెక్స్ హెచ్ఎం సునీత, ఎస్సీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోయల్కర్ స్వప్న, సన్మాన గ్రహీతలు ఈర్ల సమ్మయ్య, ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమత, ఉపాధ్యాయినులు మాధవి, భారతి, శైలజ, తూండ్ల అరుణ కిరణ్, తల్లిదండ్రులు, పిల్లలు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.



## 9 వ తేదీ నుండి బాలకృష్ణ గురు స్వామి పాద యాత్ర పునః ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

గో సంరక్షణ మహాపాదయాత్ర బాలకృష్ణ గురుస్వామి ఈనెల 9.1.2024 గురువారం రోజున ఉదయం 8 గంటల 30 నిమిషాలకు చౌటుప్పల శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం నుండి పాదయాత్ర విరామం తర్వాత పునః ప్రారంభం చేస్తున్నారు. ఈ కార్యక్రమము శ్రీ సత్యదేవత అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మరియు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండలం ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారు, బాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ గత నెల 25.12.2024 చౌటుప్పల్ పట్టణానికి గో సంరక్షణ మహా పాదయాత్ర వచ్చిన సందర్భంలో నేను అనారోగ్యంతో కొంత అస్వస్థత చెందిన సందర్భంలో చౌటుప్పల కింగ్స్ హాస్పిటల్ లో వైద్య చికిత్స తీసుకొని తదుపరి శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం చౌటుప్పల్లో విశ్రాంతి తీసుకొని తిరిగి ఆరోగ్యంతో పాదయాత్ర పున ప్రారంభిస్తున్నాను అని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో గో రక్షణ సంఘాలు వివిధ హిందూ సంఘాలు మహిళలు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరుచున్నాము. ముఖ్యంగా అయ్యప్ప భక్తులు ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాల్సిందిగా శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ చౌటుప్పల్ తెలియజేశారు.



## రెండు రోజులపాటు ఘనంగా హాజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ గంధం మరియు ఉర్సు ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ కోదాడ

సూర్యాపేట పేట జిల్లా కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఖ్వాజ గరీబ్ నవాజ్ ఉర్సు ఉత్సవాలు రెండో రోజుల పాటు అత్యంత వైభవోపేతంగా జరిగాయి మొదటి రోజు సోమవారం ముజావర్ల ఆధ్వర్యంలో హాజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ గంధం ఊరేగింపు భక్తుల నడుమ అంగరంగ వైభవంగా పూర్తి చేసుకొని రెండో రోజు మంగళవారం రాత్రి హాజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ ఉర్సు మహోత్సవం నిర్వహించారు. హాజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ సందల్ మరియు ఉర్సు సందర్భంగా కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆసిఫ్ అలీ , ఫాహిద్ బాబా, వస్తి బాబా, ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి మునీర్, నసీర్ ఉద్దిన్, మస్తాన్, వాసిల్,వస్సి,సహర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ జనవరి 7 నర్సంపేట



హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన కాస్త ప్రజా రోదనగా మారిందని, ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం రోజుకొక కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ పాతాళంలోకి పాతేస్తారని హెచ్చరించారు. రేవంత్ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలం చెందిందని,దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి,బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.



## ప్రజా గొంతుక న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సీనియర్ స్వర్ణకార సంఘు నాయకులు

ప్రజా కొత్త న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం

ప్రజా గొంతుక న్యూస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను చర్ల మండల స్వర్ణకార సంఘ సీనియర్ నాయకులు ముత్తారం రత్తయ్య చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు సమాజానికి చాలా అవసరమని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలబడతాడని ఆయన పేర్కొన్నారు. త్వరలో చర్ల మండల స్వర్ణకార సంఘానికి కమిటీ నిర్ణయిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా గొంతుక స్టాప్ రిపోర్టర్ వలబోజు సుదర్శన చారి. ముత్తారం రత్తయ్య.చిట్టిమల్ల శేషు. బెజ్జంకి శ్రీను.బెజ్జంకి మనోహర చారి. ముత్తారం శ్రీను తంగళ్ళపల్లి రమణాచారి.తంగళ్ళపల్లి శంకరాచారి.గట్టపల్లి వంశీకృష్ణ.తదితరులు పాల్గొన్నారు.



## నర్సింగి మున్సిపాలిటీ పరిధిలో 5 కోట్లు 60 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

నార్సింగ్ మున్సిపాలిటీలో మంగళవారం ఉదయం పలు అభివృద్ధి కార్యక్రమాలకు మ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సింగి మున్సిపాలిటీ పరిధిలో జరిగింది. మున్సిపాలిటీ సాధారణ నిధులతో 5 కోట్లు 60 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులు నర్సింగి పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి, స్థానిక ప్రజలకు మరింత సౌకర్యాలు కల్పించడానికి, పర్యాటకులతో పాటు సమాజానికి సేవలు అందించేలా చేయడం లక్ష్యంగా,చేపట్టబడినవి.ప్రధాన అభివృద్ధి పనులు..ఇంద్రమ్మ కాలనీలో (మంచిరేవుల) 1 కోటితో తోయూజిడి %ఁ% విడి సిసి రోడ్ నిర్మాణం.ఇంద్రమ్మ కాలనీలో 30 లక్షలతో స్మశాన వాటిక,అభివృద్ధి.మంచిరేవులలో 30 లక్షలతో బిజెఆర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం.మంచిరేవులలో 30 లక్షలతో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం.నర్సింగ్ బాలాజీ నగర్లో 2 కోట్లతో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం.నిసార్ హోటల్ వద్ద 15 లక్షలతో వీడీసీసీ రోడ్ నిర్మాణం.మంచిరేవుల 10వ వార్డులో 1 కోటి వ్యయంతో స్మశాన వాటిక అభివృద్ధి.సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి %ూ=% విగ్రహం వరకు 40 లక్షలతో డివైడర్ నిర్మాణం.గండిపేట్ సర్కిల్ నుండి హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వరకు 15 లక్షలతో వీధి దీపాలు ఏర్పాటు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కమిషనర్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయం పైన దాడి చేయడం హేయమైన చర్య

దాడికి పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంది.బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



బీజేపీ రాష్ట్ర కార్యాలయం పైన కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి రాళ్లు రువ్వడం అనేది హేయమైన చర్య అని తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ అన్నారు. ఈ దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య విలువలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కి, ఇలాంటి దాడులకు పాల్పడటం రౌడీ ఇజాన్ని తలపిస్తోందని ఆయన అన్నారు. ఈ చర్యలు పునరావృతం అయితే, తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.



## బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడికి నిరసన తెలిపిన నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడికి నిరసనగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు పెద్దపల్లి లో రాస్తారోకో నిర్వహించారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ, అధికార మదంతో వీధి రౌడీల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోతున్నారని అన్నారు.నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానమని,రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి తరిమి కొడతామని ,సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర గల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు ఈ పిల్లి బిత్తిరి వేషాలు పనిచేయవని హెచ్చరించారు.పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి కార్యాలయం పై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించకుంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, ఒల్లె తిరుపతి,వేల్పుల రమేష్, పేజర్ల రాకేష్, ముంజ రాజేంద్రప్రసాద్, పడాల శ్రీధర్, గుడ్ల సతీష్, కుమార్, మామిడి ఉమేష్, ఆడేపు రమేష్, గాదాసి సతీష్, బొడ్డుపల్లి సంపత్, అంజి,బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## గంజాయి ముఠాను పట్టుకున్న పోలీసులు

భువనగిరి జనవరి 7 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా చిట్యాల వైపు నుండి వలిగొండ వైపుకు ఒక హొండా షైన్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వస్తుండగా వారిని పట్టుబడి చేసి తనిఖీ చేయగా వారి వద్ద 3760 గ్రాముల గంజాయి దొరికినది. వివరాలు కుంచం.విజయకుమార్ గ్రామము తుమ్మలగూడెం, సిరిగిరి బోయక్ వలిగొండ గ్రామానికి చెందినవారు. రామన్నపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రామన్నపేట సీఐ ఉత్తర్వుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి అట్టి ఇద్దరి వ్యక్తులను రిమాండ్ కు తరలించారు. వలిగొండ మండలం టేకుల సోమవారం గ్రామానికి చెందిన దుర్గ ప్రసాద్ తప్పించుకొని పారిపోగా తేదీ 7 జనవరి 2025 మంగళవారం రోజున అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వలిగొండ ఎస్సై వి యుగేందర్ తెలిపారు.



## ప్రజా గొంతుక న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సీనియర్ స్వర్ణకార సంఘు నాయకులు

ప్రజా కొత్త న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజా గొంతుక న్యూస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను చర్ల మండల స్వర్ణకార సంఘ సీనియర్ నాయకులు ముత్తారం రత్తయ్య చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు సమాజానికి చాలా అవసరమని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలబడతాడని ఆయన పేర్కొన్నారు. త్వరలో చర్ల మండల స్వర్ణకార సంఘానికి కమిటీ నిర్ణయిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా గొంతుక స్టాప్ రిపోర్టర్ వలబోజు సుదర్శన చారి. ముత్తారం రత్తయ్య.చిట్టిమల్ల శేషు. బెజ్జంకి శ్రీను.బెజ్జంకి మనోహర చారి. ముత్తారం శ్రీను తంగళ్ళపల్లి రమణాచారి.తంగళ్ళపల్లి శంకరాచారి.గట్టపల్లి వంశీకృష్ణ.తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 26న కొత్త రేషన్ కార్డులు

ప్రజా కొత్త న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పేద, మధ్య తరగతి ప్రజలు ఏవైనా ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పొందాలంటే ఇప్పటివరకు కొలబద్ధ రేషన్ కార్డు. అందుకే ప్రతి సామాన్య కుటుంబం రేషన్ కార్డు ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తుంటారు. ప్రతినెలా తీసుకునే రేషన్ కంటే ప్రభుత్వం అందించే ఇతర సంక్షేమ పథకాలకు ప్రభుత్వాలు రేషన్‌కార్డు తప్పనిసరి నిబంధన పెట్టడంతో ఆ కార్డుకు ఎక్కువ డిమాండ్ ఉంది. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు వస్తాయని ప్రజలు ఎదురుచూసినా ఫలితం దక్కలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. కొత్త రేషన్ కార్డుల జారీకి మంత్రిమండలి ఇటీవల ఆమోదం తెలపడంతో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న జనంలో మళ్లీ ఆశలు చిగురించాయి. అయితే ఈ రేషన్ కార్డు కోసం ఏమి చేయాలి, ఎలా పొందాలనే అనుమానాలు చాలామందికి ఉండొచ్చు. జనవరి 26వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులు జారీచేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. ఈ క్రమంలో కొత్త కార్డు పొందాలంటే ఏమి చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ దరఖాస్తుతోనే రేషన్ కార్డులు లేనివారు తమ వివరాలను పొందుపర్చారు.రేషన్ కార్డుకోసం దరఖాస్తుచేసుకున్న వారి వివరాలు పరిశీలించిన ప్రభుత్వం అర్హులను గుర్తించినట్లు తెలుస్తోంది. వీరికి కొత్త రేషన్ కార్డులను జనవరి 26న అందించనుంది. అదే విధంగా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులు సైతం దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించనుంది. ఈనెల15వ తేదీ నుంచి వారం రోజుల పాటు దరఖాస్తులను స్వీకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో అర్హులను గుర్తించి కొత్త రేషన్ కార్డులను జారీ చేయనుంది.

# ఇండస్ట్రియల్ ద్వారా అమలయ్యే సబ్సిడీలు యధావిధిగా కొనసాగించాలి.

పాలడుగు నాగార్జున ు-కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డిమాండ్ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా : జనవరి:07





నిరుపేదలకు నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ ద్వారా వాహనాలు/పరిశ్రమలు,స్వయం ఉపాధి పథకాలకు ఇచ్చే సబ్సిడీ యధావిధిగా అమలు చేయాలనీ కులావివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. నల్గొండ కెవిపిఎస్ కార్యాలయం పత్రిక విలేకరుల సమావేశం జరిగింది. పాలడుగు నాగార్జున రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడాలా పరుశరాములు కలిసి మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తేదీ 01/12/2024 నుండి టాక్సీ మరియు మోటారు క్యాబ్ సబ్సిడీలు ఎస్సీ ఎస్టీ పిహెచ్సి లబ్దిదారులకు నిలిపి వేస్తున్నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు.ఇప్పటికే గత మూడు సంవత్సరాలుగా సబ్సిడీలు రావడం లేదని తెలిపారు. బ్యాంకు లకు రుణాలు కట్టలేకపోవడం వలన జప్తు చేస్తున్న ఘటనలు జరిగాయాన్ని తెలిపారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన పేద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఇందిరమ్మ రాజ్యం తెస్తున్నామని పేదరికం లేకుండా చేస్తామని వాగ్దానం చేసి నేడు పేదల పొట్టలు కొడుతున్నారని, నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. దళిత, గిరిజన, వికలాంగులతో కలిపి జిల్లా పరిశ్రమల ఆఫీస్ ముందు నిరసన దిక్షలు చేయమున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలను సమీకరించి ధర్నాలు, రాస్తా రోకోలు ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# ఆదిమహావిష్ణు తొమ్మిదవ వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్





చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో శ్రీ ఆదిమహా విష్ణు స్వామి వారి తొమ్మిదవ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు దేవాలయ కమిటీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏడవ తారీకు నుండి 11 వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడునని దేవాలయ కమిటీ వారు తెలియజేశారు. తేదీ 7.1.2025 మంగళవారం రోజు నుండి మొదలుకొని 11.1.2025 శనివారం రోజు వరకు దేవలమ్మ నాగవరం గ్రామంలో వెలిసిన స్వయంభూ శ్రీ దశావతార సహిత శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆది మహావిష్ణు దేవాలయంలో స్వామివారి తొమ్మిదవ వార్షిక బ్రహ్మోత్సవములు మరియు దేవాలయ రాజగోపుర శిఖర ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో అత్యంత వైభవపీతంగా స్థానాచార్యులు భాస్కరాయని శ్రీనివాస్ శర్మ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో యజ్ఞచార్య స్వాములు శ్రీమాన్ సముద్రాల నరసింహచార్యులు శ్రీమాన్ శేషం ప్రణీత్ కుమారా చార్య వేద పండితులచే నిర్వహించబడునని కావున భక్త మహాశయులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రుడు కాగలరని దేవాలయ కమిటీ వారు తెలియజేశారు. ప్రతిష్టా కార్యక్రమములు 7.1.2025 మంగళవారం రోజున సాయంత్రం 6:30 నుండి శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం ప్రతిష్ట ఉత్సవ అనుజ్ఞ చతుర్వేద విన్నపం శ్రీ విశ్వక్సేన ఆరాధన వాసుదేవ పుణ్యాహ వచనం రక్షబంధనం ఆచార్యది ఋతిక్ వరుణము మృత్యం గ్రహణం అంకురారోహణము రాజగోపుర శిఖరములకు జలాధివాసం ఆరగింపు తీర్థ ప్రసాద వినియోగము. తేదీ 8.1.2025 పుష్య శు.నవమి బుధవారం రోజున ఉదయం 7:30 నుండి సేవా కాలము బాల భోగం యాగశాల ప్రవేశం వేద విన్నపము ద్వారా స్నాన అర్చనము అగ్ని ప్రతిష్ట మూల మంత్ర మూర్తి మంత్ర హోమములు పంచ సూక్త హోమములు లఘు పూర్ణాహుతి రాజగోపుర శిఖరములకు ఆరాధనము పంచంగవ్య అదివాసము ఆరగింపుతీర్ద ప్రసాద వినియోగము.సాయంత్రం 6 గంటలకు నుండి ధ్వజారోహణం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం వేద పారాయణము యంత్ర జపములు యాగశాల ప్రవేశము అర్చనము మూలమంతా మూర్తి మంత్ర వేద సూక్త కోవనములు ఆదివాహ హోమములు రాజగోపుర శిఖరములకు దాన్యాదివాసము తీర్థ ప్రసాద వితరణ తేదీ 9.1.2025 గురువారం రోజున ఉదయం 7:30 నుండి సేవా కాలం బాలభాగము యాగశాల ప్రవేశము చతుర్వేద విన్నపము ద్వారా తోరణా ధ్వజ కుంభ ఆరాధనము చతుహ స్నాన అర్చనము అగ్ని ప్రతిష్ట మూల మంత్రమూర్తి మంత్ర హోమములు పంచసూక్త హోమము మహాలక్ష్మి హోమం శ్రీ శ్రీ ఆది మహావిష్ణు మహాలక్ష్మి అమ్మవారు మూల మూర్తులకు మరియు రాజగోపుర శిఖరములకు 128 కలశములచేత ఘటాభిషేకం ఆరోగ్యం కు తీర్థప్రసాద వినియోగం సాయంత్రం 6:30 నుండి శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చతుర్వేద పారాయణం యంత్ర జపములు యాగశాల ప్రవేశం కుంభారాధనము మూలమంత్ర హోమములు శ్రీ విష్ణు సూక్త మహావిష్ణు హోమం శ్రీ సుదర్శన హోమం మహా హోమం ఆదివాస హోమములు లఘు పూర్ణాహుతి రాజగోపుర శిఖరములకు పల పుష్ప గయాది వాహనం ఆగింపు తీర్థప్రసాద వితరణ. తేదీ 10.1.2025 ఏకాదశి వైకుంఠ ముక్కోటి ఏకాదశి శుక్రవారం రోజున తెల్లవారుజామున రెండు గంటల 30 నిమిషాల నుండి స్వామివార్లకు విశేష మహాభిషేకం ఉదయం 6 గంటలకు ఉత్తర ద్వార దర్శనం ఉదయం 6:30 నుండి యాగశాల ప్రవేశం చతుర్వేద విన్నపము అగ్ని ప్రతిష్ట మూలమంత్రమూర్తి మంత్ర హోమములు ఆదివాస హోమములు ప్రతిష్ట హోమములు సంవత్సర పుష్య ఏకాదశి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు. 8 12 నిమిషములకు మకర లగ్న సుముహూర్తమున వేద మంత్రముల మంగళ వాయిద్యముల భక్తుల నామ సంకీర్తనల మధ్య శ్రీ ఆదిమహా విష్ణు స్వామి వారి అనుగ్రహంలచే రాజగోపాల్ శిఖర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం వైభవం నిర్వహించబడిన తెలియజేశారు తదుపరి రాజగోపుర శిఖరములకు మహాకుంభాభిషేకము ఆరాధన ఆరగింపు జరుగును. ఉదయం 11 గంటలకు ఎదుర్కొల్లు అభిజిత్ ముహూర్తములో మధ్యాహ్నం 12 గంటల రెండు నిమిషముల నుండి శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి సమేత శ్రీ ఆది మహా విష్ణు స్వామి వార్ల తిరు కళ్యాణ మహోత్సవము అత్యంత వైభవంగా జరుపబడునని తెలియజేశారు. తదుపరి ఆరగింపు వేద ఆశీర్వచనం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు స్వామివారి దేవాలయం దర్శనం 11.1.2025 శనివారం రోజున ఉదయం 8 గంటల నుండి స్వామివారి మహా సదస్సు వేదసభ) మహా పూర్ణాహుతి స్వామివారి చక్రస్నానము ఆశీస్సులు మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ నిర్వహించబడునని తెలియజేశారు. భక్తులందరూ హాజరై స్వామి వారి కృప కటాక్షాలు పొందవలసిందిగా దేవాలయ కమిటీ వారు ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు.

# రైతు భరోసాను వానాకాలం పంటతో కలిపి రూ.15,000/-లు రైతుల ఖాతాల్లో జమ చేయాలి

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మండల కార్యదర్శి గంగాదేవి సైదులు జిల్లా కమిటీ సభ్యులు రాయగడ కిష్టయ్య ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతాంగానికి రైతు భరోసా ఏటా ఎకరాకు రూ.15,000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చి నేడు రాష్ట్ర క్యాబినెట్ రూ.12,000/-లు చెల్లిస్తామని నిర్ణయించడం అన్యాయమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అనారు.సోమవారం రోజున చౌటుప్పల్ మండల పార్టీ జనరల్ బాడీ సమావేశం సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతాంగ ఆత్మహత్యలకు కనీస మద్దతు ధర లభించకపోవడం, అప్పుల బారిన పడడమే కారణమని స్వామినాథన్ కమిషన్ గుర్తించి రిపోర్టును ప్రభుత్వాల ముందుంచిందన్నారు. రైతాంగ ఆత్మహత్యలు అరికట్టడానికి గత ప్రభుత్వం రైతు బందును అమలు చేసిన విషయం మనకందరికీ తెలిసిందేనన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగ ఓట్లు ఆకర్షించడానికి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు ఏటా ఎకరాకు రూ.15,000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వానాకాలం సీజన్ రైతు భరోసా ఎకరాకు రూ.7,500/-లు ఇవ్వక పోవడంతో ఇస్తారో లేదో అని రైతాంగంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. రైతాంగం పంటలు సాగు చేయడానికి అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారని గుర్తు చేశారు. వానాకాలం సీజన్ అయిపోయి రాష్ట్రంలో యాసంగి పంటలు సాగవుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఇందిరమ్మ ఇండ్ల ను గ్రామసభల ధర ఎంపిక చేయాలని ప్రతి లబ్ధిదారునికి వచ్చే విధంగా అమలు చేయాలని రేషన్స్ కార్డ్స్, పింఛన్స్, ఇండ్ల స్థలాలు పంటలకు బోనస్సు భూమాతలో కాస్త కాలం పెట్టి భూ సమస్యలు పరిష్కరించాలని జనవరి 20 తారీకులోపు ప్రజా సమస్యలన్నీ పరిష్కరించాలని లేనియెడల ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు పెద్ద ఎత్తున చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం రూ.15,000/-లు కాదని రూ.12,000/-లు ప్రకటించడం అన్యాయమన్నారు. రాష్ట్ర క్యాబినెట్ పునరాలోచించి రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ.15,000/-లు అందించాలన్నారు. వానాకాలంలో రైతు భరోసా డబ్బులు రైతాంగం ఖాతాల్లో జమ చేయాలన్నారు. ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోకపోతే రైతాంగంలో వ్యతిరేకత పెరిగి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ తడక మోహన్ , మండల కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, మండల కార్యవర్గ సభ్యులు చింతల సుదర్శన్, కొండ శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ,డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్, జంగయ్య, మహేష్, దేవేందర్, వసంత,ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత యోగా శిక్షణ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 7:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామంలో యోగా శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి.యోగా శిక్షకులు భగవతి, రమావత్ మోహన్ ఆధ్వర్యంలో స్థానిక దేవాలయం వద్ద యోగా శిక్షణ నిర్వహిస్తున్నారు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది. యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చుని యోగా భగవతి, రమావత్ మోహన్ తెలిపారు. ప్రతిరోజు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన.

మెదక్ టౌన్. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 7:

రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల మెదక్ నందు విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు, చిహ్నాలు అనే అంశంపై రంగోళి పోటీలు నిర్వహించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఆస్మా షాహీన్, లక్ష్మీ ప్రసన్న, మాధవ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రత గూర్చి సూచనలు తెలియజేస్తూ, రోడ్డు భద్రత గూర్చి విద్యార్థుల రంగవల్లులను పరిశీలించారు.



# అక్షర దివిటీలం...ప్రజాస్వామ్య వారధులం

చలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జనవరి 10న డి.జే.ఎఫ్ జర్నలిస్టుల మహాసభ డీ.జే.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ సీనియర్ జర్నలిస్ట్ సి.హెచ్ విజయ్ కుమార్ శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 7:



ప్రజాహితమే లక్ష్యంగా పనిచేసేవారంతా జర్నలిస్టులేనని, అక్షర యోధులకు చిన్న పెద్ద తారమ్యం లేదని చాటిచెబుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన ప్రగతిశీల పాత్రికేయ ఐక్య కూటమే డి.జే.ఎఫ్ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ పనిచేసే చిన్న, మధ్యశ్రేణి, పెద్ద పత్రికలతోపాటు య్యూట్యూబ్ న్యూస్ ఛానెళ్లు, వెబ్, డిజిటల్ మీడియా ప్రతినిధులంతా జర్నలిస్టులుగా గుర్తించి వారందరికీ అన్ని ప్రభుత్వ రాయితీలు, సంక్షేమ పథకాలు అందించాలని డిజెఎఫ్ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోంది. అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా డిజిటల్ , వెబ్ మీడియాలతోపాటు చిన్న, మధ్యశ్రేణి పత్రికల్లో పనిచేసే అక్షర సైనికులందరికీ అన్నిరకాల ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించే ఆశయంతో డిజెఎఫ్ జాతీయ స్థాయిలో అక్షర పోరాటం చేస్తోంది. ఎందరో నిఖార్సయిన పాత్రికేయులు, సామాజిక స్పృహ ఉన్న మరెందరో పోరాట యోధుల నేతృత్వంలో డిజెఎఫ్ అత్యధిక సభ్యులతో గొప్ప జర్నలిస్టుల పోరాట సంఘంగా జాతీయ కూటమిగా రూపుదిద్దుకున్నది. జర్నలిస్టులకు వృత్తిలో నైపుణ్యం కోసం శిక్షణ, వివిధ రకాల దాడుల నుంచి రక్షణ, పాత్రికేయుల సంక్షేమం అనే మూడు అంశాలు డిజెఎఫ్ ప్రధాన అజెండా. జర్నలిస్టుల మధ్య ఎలాంటి తారతమ్యాలు, చిన్నా పెద్ద అనే వివక్షత లేకుండా నీతిని వీడకుండా,నిజాన్ని కప్పిపుచ్చకుండా, స్వామి సేవ చేయకుండా ఉన్నది ఉన్నట్లుగా ప్రజాస్వామ్య వారధులుగా పనిచేసేవారంతా నిఖార్సయిన పాత్రికేయులేనని ఎలుగెత్తి చాటడమే డిజెఎఫ్ జెండా, అజెండా డిజెఎఫ్ ప్రధాన డిమాండ్స్1.వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి వివక్షత లేకుండా అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలి2. జర్నలిస్టులందరికి వారి కుటుంబ సభ్యులతోపాటు ఉచిత కార్పోరేట్ వైద్యం అందించాలి.3. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత కార్పోరేట్ విద్య అందించాలి4.జర్నలిస్టులకు కుటుంబ సభ్యులతోపాటు ఉచిత రవాణ సౌకర్యం కల్పించాలి5.పాత్రికేయులందరికీ న్యూస్ స్టూడియోలు, ప్రింటింగ్ మిషన్లు ఏర్పాటు చేసుకోవడానికి వడ్డీలేని రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు రుణాలను అందించాలి.6.జర్నలిస్టులు వృత్తిలో భాగంగా మరణించిన పక్షంలో రూ. కోటి రూపాలయ ఎక్స్‌గ్రేషియో చెల్లించాలి.7. జర్నలిస్టులపై దాడులు చేస్తే 10 యేండ్ల కఠిన కారాగార శిక్ష విధించాలి8. జర్నలిస్టులకు శాసన మండలిలో సభ్యుడు (ఎంఎల్‌సి) తప్పక ఉండేలా చూడాలి9.జర్నలిస్టులకు అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో అక్రిడిటేషన్ అనే నిబంధనను పూర్తిగా ఎత్తివేసి అర్హులైన జర్నలిస్టులందరికీ పథకాలు అమలు చేయాలి10. జర్నలిస్టుల మీద అందిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేయాలంటే ముగ్గురు సభ్యులతో కూడిన సీనియర్ పాత్రికేయులతో కూడిన స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేసి వారి అనుమతితో మాత్రమే పోలీసులు కేసులు నమోదు చేయాలి జనవరి 10న డిజెఎఫ్ జర్నలిస్టుల మహాసభజర్నలిస్టుల హక్కుల సాధనతోపాటు, పాత్రికేయులకు శిక్షణ, జర్నలిజంలోని మెళకువల కోసం జనవరి 10న కరీంనగర్ పట్టణంలో డిజెఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల మహాసభను నిర్వహించనున్నట్లు డిజెఎఫ్ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం తెలిపింది. ఈ సమావేశానికి ఎందరో అతిరథ మహారథులు హాజరయి తమ అమూల్యమైన సందేశాలను అందించనున్నారని డిజెఎఫ్ నాయకులు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే డిజెఎఫ్‌కు పాత్రికేయుల నుంచి అమిత ఆదరణ దక్కుతోందని జనవరి10 కరీంనగర్ సభకు అన్ని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జర్నలిస్టులందరినీ పేరుపేరునా డి.జె.ఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయకులను ఆహ్వానిస్తున్నాము.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ.కాంగ్రెస్ సర్కార్ లో గ్రామాలకు మహర్దశ. ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ మండలం కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రామునిపల్లి, కనుకులలో రూర్బన్ పథకం కింద నిర్మించిన గోదాములను, సొసైటీ కార్యాలయం విస్తరణ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామం నుండి తొగర్రాయి గ్రామం వరకు ఉన్న రోడ్డును త్వరలోనే డబుల్ రోడ్డుగా విస్తరించినట్టు చెప్పారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామం నుండి కనుకుల, ఓదెల మండలం ఉప్పరపల్లి మీదుగా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు ఉన్న అనేక గ్రామాలను కలిపే రోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలో తొలి దశలోనే ఈ పనులను సుల్తానాబాద్ మండలంలో చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ధాన్యం కొనుగోలు సెంటర్లను కేటాయించి ఆయా సంఘాలను ఆర్థికంగా బోలోపేతానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమానికి కూడా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా రూ. 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టామని, త్వరలోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల పథకానికి శ్రీకారం చుట్టనున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు కోట వీణ , ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సీఈవో బొంగోని శంకర్, డిసి ఓ, సహకార సంఘం పాలకవర్గం, కేడీసీసీబీ డైరెక్టర్, సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సుద్దాల సింగిల్ విండో చైర్మన్ మహిపాల్ రెడ్డి, చిలుక సతీష్ , గాజుల రాజమల్లు, మీస సత్యనారాయణ, ఇళ్ళందుల శ్రీనివాస్, తిప్పరపు సంపత్, లింగయ్య గౌడ్, రాజీ రెడ్డి, సాయి, గడ్డం అనిల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయీస్ హమాలీల సమ్మె విరమణ

ప్రజా గొంతుక/ కేసముద్రం /జనవరి /7



గత ఏడు రోజులుగా సివిల్ సప్లై హమాలీలు చేస్తున్న సమ్మెను విరమిస్తున్నట్లు ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఒక ప్రకటనను విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయీస్ హమాలీ కార్మికుల ఎగుమతి, దిగుమతి హమాలీ రేట్ల ఒప్పందం అమలు చేస్తూ వెంటనే జి.ఓ. విడుదల చేయాలని, జనవరి 1 నుండి ఈ రోజు వరకు 7 రోజులు జరిగిన రాష్ట్ర వ్యాపితంగా సమ్మెను కొనసాగిస్తుండగా ఈ రోజు ఎర్రమంజిలోని జలసౌధ ఇరిగేషన్ శాఖ రాష్ట్ర కార్యాలయంలో పౌరసరఫరాల శాఖామాత్యులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, తదితరులతో కూడిన ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో అక్టోబర్ 4న జరిగిన వేతన ఒప్పందం ప్రకారం హమాలీ రేట్లను వెంటనే పెంచి అమలు చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్ మంత్రి గారికి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ 2 రోజుల్లో జి.ఓ.ను విడుదల చేస్తామని దానికి అనుగుణంగా సమ్మెను విరమించాలని కోరినారు. అక్టోబర్ 4న జరిగిన ఒప్పందంలో భాగంగా పెరిగిన హమాలీ రేట్ల బకాయిలను చెల్లించాలని కోరగా చెల్లిస్తామని అదే విధంగా స్వీపర్లకు, హమాలీలకు యూనిఫాం కుట్టుకూలితో సహా చెల్లిస్తామని, బోనస్‌ను రూ.7500లు చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నామని, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటు బాక్సు రూ.900లకు పెంచిన అగ్రిమెంట్ ప్రకారం ఇస్తామని హమాలీలు ఆందోళన చెందొద్దని మంత్రి విజ్ఞప్తి మేరకు కార్మిక సంఘాల నాయకులు సమ్మెను విరమించారు.గత 7 రోజులుగా ఐక్యంగా సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేసిన సివిల్ సప్లయీస్ హమాలీ సోదరులకు మరియు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డు భద్రతంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులను రోడ్డు భద్రతలో భాగస్వాములను చేయాలని వారి వలన సమాజంలో ప్రత్యేకంగా తల్లిదండ్రులు వారి చుట్టుప్రక్కల వారిని రోడ్డు భద్రతలో అవగాహన కల్పిస్తారని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని త్రినిటీ విద్యాసంస్థలు ఎనిమిదవ తొమ్మిదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సును ఉద్దేశించి త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జీని మంజుల అన్నారు ఈ అవగాహన సదస్సులో వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యాంప్రసాద్ పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే ద్విచక్ర వాహనాలను నడపాలని అన్నారు.ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ఇద్దరూ శిరస్త్రానము ధరించడం ఉత్తమమని లేని ఎడల దేశంలో జరుగుతున్న వేలాది మరణాలకు చిరస్త్రానము లేకపోవడమే కారణమని కారులో ప్రయాణిస్తున్నామని సీటు బెల్టు ప్రాముఖ్యత ఏమిటని అడిగిన విద్యార్థులకు వివరణ ఇస్తూ వేగాన్ని నియంత్రించడానికి అకస్మాత్తుగా బ్రేక్ వేయడం వలన సీటు బెల్టు ధరించకపోవడం వలన ముందుకు జరిగి వాహనంపై నియంత్రణ కోల్పోతామని దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనాలు నడిపేటప్పుడు జరిగే ప్రమాదాల కంటే పాదచారులనిర్లక్ష్యం వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని కావున పాదచారులందరూ వారికి నిర్దేశించిన మార్గంలోనే రోడ్డు దాటాలని ఈ మాసోత్సవాలలో ప్రజలందరికీ రహదారుల నిబంధనలపై అవగాహన కల్పించడమే ఈ సదస్సు యొక్క ఉద్దేశం అని తెలిపారు. చౌటుప్పల ప్రథమ పౌరుడు వెన్ రెడ్డి రాజు సదస్సును ఉద్దేశించి త్రినిటీ విద్యాసంస్థలు 8,9 వ తరగతి నుంచి రహదారుల నిబంధనలపై అవగాహన కల్పించడం సంతోషకరమని ఈ విధంగా పట్టణంలోని అన్ని పాఠశాలలో నిర్వహిస్తే బాగుంటుందని ఈ అవగాహన వలన ప్రజలందరూ ప్రమాదాలు జరగకుండా ఉంటారని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ ట్రాఫిక్ ఎస్ఐలు కానిస్టేబుల్స్, త్రినిటీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , త్రినిటీవిద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జని మంజుల, మండల గాంధీ గ్లోబల్ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య ఈ కార్యక్రమం త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కె.వి.బి కృష్ణారావు గారి అధ్యక్షతన జరిగింది.

## సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, జిల్లా జనవరి,7 2025:



రాష్ట్రంలో సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామపంచాయతీలోని వీరాంజనేయ గ్రామ సంఘం-రాజరాజేశ్వరి చిన్న సంఘం సభ్యురాలు సుద్దాల విజయ పొందిన సంచార చేపల విక్రయ వాహనాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ అంశాలలో స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. చేపల విక్రయ వాహనంలో తాజా చేపలు, అన్ని రకాల రుచికరమైన ఫిష్ ఫ్రై లభిస్తాయని తెలిపారు. లబ్ధిదారులకు కేటాయించిన 10 లక్షల రూపాయల ప్రాజెక్టు విలువలో 4 లక్షల రూపాయలు సభ్యురాలి వాటాధనం, 6 లక్షల రూపాయలు ప్రభుత్వ రాయితీ ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని రకాల శిక్షణ అందిస్తామని, మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ వాహనం ద్వారా చేపలు పొందేందుకు 7416639967 నంబర్లో సంప్రదించవచ్చని, ప్రజలు ఈ వాహనాన్ని వినియోగించుకొని లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వ లేకనే ధర్నాలు. ఎమ్మెల్యే విజయ రమణారావు

**ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి**



రుణమాఫీ, బోనస్, రైతు కూలీలకు రూ.6 వేలు, కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం ఘనతే.కేటీఆర్ మాటలకు చేతలకు పొంతన లేదు.కేటీఆర్ విచారణకు హాజరై నిజాయితీ నిరూపించుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ ధర్నాలు, ఆందోళనలు చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్ కె గార్డెన్స్ లో మంగళవారం రోజున ఎమ్మెల్యే విజయరమణా రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కూడా లేకుండా పోతుందనే భయంతో బిఆర్ఎస్ లీడర్లు రోడ్లపైకి వచ్చి రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఎందుకు రుణమాఫీ చేయలేదని ఆయన ప్రశ్నించారు. కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు ఎందుకు చేయలేదని నిలదీశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో రూ.239 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని చెప్పారు. సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ కొందరికి త్వరలోనే మాఫీ చేయడం జరుగుతుందని వివరించారు. సన్న వడ్లకు రూ.59.20కోట్ల బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. కొద్ది రోజుల్లోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందిస్తామని తెలిపారు. రైతులకు ఇలా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే సంక్షేమ పథకాలు చేపడుతుంటే 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ రైతులకు ఏం చేసిందని ఆయన నిలదీశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ చేస్తున్న ధర్నాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఈ -రేస్ ఫార్ములా కేసులో కేటీఆర్ ప్రజలకు చెప్పేదొకటి చేతల్లో చేసేది మరొకటి గా ఉందన్నారు. ఒకవైపు విచారణ కు హాజరవుతా అవసరమైతే జైలుకు వెళ్తా అని ప్రగల్భాలు పలికిన కేటీఆర్ తిరిగి అరెస్టు భయంతో హైకోర్టులో క్వాట్ పిటీషన్ వేశారని అన్నారు. హైకోర్టు తాజాగా ఆయన పిటిషన్ కొట్టి వేసిందన్నారు. ఈ కేసులో తన నిజాయితీని నిరూపించుకోవాలంటే ఏసీబీ విచారణకు హాజరు కావాలని విజయరమణ రావు సూచించారు. చట్టం ఎవరికి చుట్టం కాదని, చట్టం తన పని తను చేసుకోపోతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లు ఈర్ల స్వరూప, మినూపల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భుతగడ్డ సంపత్, బండారి రామ్మూర్తి, సందనవేమీ రాజేందర్, తూముల సుభాష్, అష్రాఫ్, సయ్యధ మస్రథ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కుమార్, గాజుల రాజమల్లు, సామ రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్, అల్ల సుమన్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, సర్వర్, మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించిన ట్రాఫిక్ సిఐ అనిల్.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి




తల్లిదండ్రులు ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చూడాల్సిన బాధ్యత పిల్లలదే అని పెద్దపెల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ అన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో గాయత్రి స్కూల్ పెద్దపల్లి లో రోడ్డు సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనకార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ మాట్లాడుతూ,వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ ,రోడ్ సేఫ్టీ పాటించేలా చూడాల్సిన బాధ్యత ఉందని, అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని తల్లితండ్రులకు తెలపాలని సిఐ అనిల్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ పై, రోడ్ సేఫ్టీ లపై అవగాహనా ఉండాలని, తల్లితండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ ఉంచుకోవాలని సూచించాలని తెలిపారు.

## మొగిలిగిద్ద గ్రామంలో సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయంలో మండలపూజ కార్యక్రమం

హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వీరేశం గుప్తా
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





ఫరుక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయంలో మండలపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భక్కని నర్సిములు, మాజీ ఎంపీపీ రవిందర్ యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, ఫరుక్ నగర్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు వీరేశం గుప్తా, పిఎసిఎస్ డైరెక్టర్ జగదీశ్వర్ గుప్తా, మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవిందర్, వెంకటేష్ గుప్తా, మాజీ ఎంపిటిసి రాధాకృష్ణ, వెంకటయ్య, గుట్ట రాజు, రాజు, మొగిలిగిద్ద బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అన్నదానం మరియు పూజ కార్యక్రమం పాల్గొనేవారి హృదయాలను తృప్తి చేసినట్లు తెలుస్తుంది.

## బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండించిన

యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్ ప్రజా గొంతుక /,, రంగా రెడ్డి జిల్లా బ్యూరో



హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంపై ఈరోజు కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్యా ట అశోక్ తీవ్రంగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ, "రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఇది మీ పార్టీ సంస్కృతి అవునా? రాష్ట్రంలో ప్రజాపాలన కాస్త రౌడీ పాలనగా మారింది. అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే, మీ గుండాలను మా పార్టీ కార్యాలయం పైకి పంపించకండి. మీరు దాడి చేయాలని కోరుకుంటే, దేశంలో కాంగ్రెస్ కార్యాలయాలను కూడా భూస్థాపితం చేస్తారంటున్నారు."ప్యా ట అశోక్ దృష్టికి, "తెలంగాణలో అధికారంలో ఉన్న మీరు పోలీసులను, అధికారులను ఉపయోగించి దాడులు చేయిస్తారా?" అని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థలు రాష్ట్రంలో పూర్తిగా నిర్వీర్యంగా కనపడుతున్నాయని ఆయన అభిప్రాయపడారు.పర్యవసానంగా, ఆయన దాడి చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీకి బిజెపి శ్రేణుల క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.

## చెన్నూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన

ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా





చెన్ను నియోజకవర్గం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కోటపల్లి మండలం నక్కలపల్లి లోటు వాగు లెవల్ వంతెనను 15 లక్షల నిధులతో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎఫ్ డీ ఓ తో కలిసి ప్రారంభించినారు అనంతరం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూనేను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇక్కడ లో లెవల్ వంతెనను ప్రారంభించడం జరిగిందిఇక్కడ ప్రాంత ప్రజలు నేను గెలిచాక సమస్య తీవ్రతను నా దృష్టికి తీసుకురాగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో మాట్లాడి సమస్య పరిష్కరించడానికి 55 ఎకరాల ఫారెస్ట్ భూములను కనుగోలు చేసినాముత్వరలోనే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతులు లేక ఆగిపోయిన పనులను పూర్తి చేస్తాము నక్కలపల్లి గ్రామానికి నేను గెలిచిన తర్వాత ఏడు సార్లు గ్రామాన్ని సందర్శించడం జరిగింది.త్వరలోనే ఇక్కడ శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామురహదారికి కూడా త్వరలో నిధులు మంజూరు చేసి బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేస్తాము. అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు

## తప్పిపోయిన బాలికకు ప్రభుత్వ గృహంలో ఆశ్రయం

జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, జిల్లాజనవరి7, 2025:



జిల్లా బాలల రక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది బృందం మంచిర్యాల రైల్వే స్టేషన్ సమీపంలో కాపాడిన 8 సంవత్సరాల బాలికకు ప్రభుత్వ బాలికల గృహంలో ఆశ్రయం కల్పించడం జరిగిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం జనవరి 15వ తేదీన మంచిర్యాల రైల్వేస్టేషన్ సమీపంలో 8 సంవత్సరాల బాలిక కాజల్ ను రెస్క్యూ చేయడం జరిగిందని, బాలల పరిరక్షణ సమితి ముందు బాలికను హాజరు పరిచి వారి ఆదేశాల ప్రకారం ప్రభుత్వ బాలికల గృహంలో ఆశ్రయం అందించి సంరక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. అప్పటినుండి ఈ బాలికకు సంబంధించి ఎవరు రాలేదని, ఈ బాలికకు సంబంధించి ఎవరైనా ఉన్నట్లయితే తగిన ఆధారాలతో జిల్లా కేంద్రంలోని బాల రక్ష భవన్ / నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, వివరాలకు 8886592786, 9441506519, 9908541697 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ లలో మౌలిక వసతులను త్వరలోనే పూర్తిచేస్తాం

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద మంగళవారం దుండిగల్ మున్సిపాలిటీ కి చెందిన "దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయ" లబ్ధిదారులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద విద్యుత్ సౌకర్యంతో మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద ఇప్పటికే అనేక ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనతోపాటు బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కూడా మౌలిక వసతులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్ యుటిఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంఈఓ గురువారావ్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

టీఎస్ యుటిఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ను చౌటుప్పల్ ఎంఈఓ గురువారావ్ మరియు చౌటుప్పల్ ఎటివో ఎస్టివో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, వివిధ కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివిధ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకట రెడ్డి మరియు జిల్లా ఉపాధ్యక్షురాలు మమత చౌటుప్పల్ మండల శాఖ అధ్యక్షులు కంబాలపల్లి శ్రీను ప్రధాన కార్యదర్శి సిద్ధగోని పరమేశం టీఎస్ యుటిఎఫ్ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు భరత్,ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ జగన్ కోశాధికారి షరీఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్ జి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి మట్టయ్య వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్ వీ నరేష్ సీనియర్ యుటిఎఫ్ నాయకులు శ్రీరాములు, అయితగోని వెంకటేశ్వర్లు, బల్ల బాలరాజు ,ఖాజా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, జెడ్పిహెచ్ఎస్ కొయ్యలగూడెం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు మండలంలోని తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది




## ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించిన ప్రత్యేక అధికారి

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ బోర్డ్ డిప్యూటీ సెక్రటరీ సిహెచ్. యాదగిరి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ తనిఖీలలో ముందుగా కళాశాల రికార్డులను పరిశీలించి, రికార్డుల నిర్వహణ పట్ల ప్రత్యేక అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేక సమావేశమై కళాశాల పూర్తి సమాచారం తెలుసుకుని, ప్రతి విద్యార్థి... జన్మనిచ్చిన తల్లిదండ్రులకు రుణపడి వారి ఆకాంక్షను నెరవేర్చే విధంగా అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులు వారి లక్ష్యాలను ఎంచుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల సిబ్బందితో సమావేశం నిర్వహించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని, విద్యార్థులు వారి గమ్యాలను చేరుకోవడానికి దిశా నిర్దేశాలను విద్యార్థులకు సూచించాలని కళాశాల సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్. కృష్ణవేణి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలి

భారతీయ జనతా పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షులు బందయ్య

ప్రజాగొంతుక,చౌడాపూర్



:బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు పాల్పడిన దాడిపట్ల మంగళవారం రోజున చౌడాపూర్ బిజెపి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు బందయ్య ఓ ప్రకటన లో మాట్లాడుతూ ఈ దాడి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ దాడికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బాధ్యత వహిస్తూ సమాధానం చెప్పాలని కోరారు..కార్యాలయాలపై రాళ్ళు,కోడిగుడ్లు వేయడాలు ప్రజాస్వామ్యంలో ఇది సమంజసం కాదని చట్ట వ్యతిరేక పనులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించడం మూర?త్వం చర్య అని కాంగ్రెస్ పార్టీ ముకలను బందయ్య హెచ్చరించారు..ఎవరైనా తప్పుడు వ్యాఖ్యలు చేసినట్లయితే ప్రజాస్వామ్య బద్దంగా ఖండించాల్సినటువంటి అవసరం ఉందని ,అవసరమైతే చట్టపరంగా కూడా శిక్షించవచ్చు,అంతేకానీ రాష్ట్రంలో అధికారం చేతిలో ఉంది అని చట్టాన్ని చేతిలోకి తీసుకొని భయభ్రాంతులకు గురి చేస్తూ కార్యాలయాల పైన దాడులకు తెగబడడం ఇది దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని బందయ్య తెలిపారు. కార్యాలయం పైన దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ ముఖలను అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న అని వాక్యానించారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 7:



తక్కువ పెట్టుబడి శ్రమతో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టే అధిక లాభాలు పొందవచ్చని శివంపేట మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. శివంపేట మండలం మలుపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగును పరిశీలించారు. నాలుగో సంవత్సరం దిగుబడి వస్తుందన్నారు. సాంప్రదాయ పంటలుతో పాటు ఆయిల్ ఫామ్ పంటలు పండించాలని సూచించారు. ఏఈఓ భువనేశ్వరి, ఆయిల్ ఫామ్ ప్రతినిధి అజయ్ పాల్గొన్నారు.

## గుడుంబా తరలిస్తున్న ముగ్గురి అరెస్టు ఆటో స్వాధీనం

ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట జనవరి 07



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గంగిరేణి గూడెం గ్రామ శివారులో గుడుంబా తరలిస్తున్నారని సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు శాయంపేట ఎస్సై రూట్ వాచ్ నిర్వహిస్తుండగా గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన బానోతు మమత, రమేష్ ప్రగతి సింగారం గ్రామానికి చెందిన దూలం మధుసూదన్ సదరు వ్యక్తులు పత్తిపాక గ్రామానికి చెందిన ఆటోలో 22 లీటర్ల గుడుంబాను తరలిస్తున్న క్రమంలో పత్తిపాక గ్రామ శివారులో వారిని పట్టుకుని కేసు నమోదు చేసి ఆటో సీజ్ చేసి గుడుంబాను స్వాధీనం చేసుకుని తహసిల్దార్ నందు బైండోవర్ చేశారు ఈరోజు వాచ్ లో ఎక్సైజ్ ఎస్ఐ టి సులోచన, శాయంపేట ఎస్సై పరమేష్, ఏఎస్ఐ కుమారస్వామి కానిస్టేబుల్స్ ఖలీద్ పాల్గొన్నారు.

## చెన్నూర్ లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



చెన్నూరు పట్టణంలో మంగళవారం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న అంబేద్కర్ కమ్యూనిటీ భవనం. నిర్మాణానికి శంకుస్థాపన చేసినారుఅనంతరం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూనేను ఎంపీగా ఉన్నప్పటి నుండి ఇక్కడ ప్రాంత ప్రజలు నన్ను అంబేద్కర్ భవనం నిర్మించాలని కోరుతున్నారు.అంబేద్కర్ భవనానికి శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందిత్వరలోనే ఇక్కడ నూతనంగా నేతకానీ భవనాన్ని కూడా నిర్మాణం చేపడతాంఇక్కడ ప్రాంత ముదిరాజ్ సోదరులు కూడా ముదిరాజ్ భవన నిర్మాణం చేపట్టాలని కోరారు వారికి కూడా నిధులు మంజూరు చేయడం జరిగింది త్వరలోనే ముదిరాజ్ భవనానికి శంకుస్థాపన చేస్తాము ఆ పనులు కూడా పూర్తి చేస్తాము ఇప్పటికే చెన్నూర్ నియోజకవర్గంలో 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.సీసీ రోడ్డు పనులు, డ్రైనేజీ పనులు అన్నీ పూర్తి చేసుకున్నాము.వచ్చే సంవత్సరంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తయారు చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు

## పేటలో ఆకట్టుకున్న ఇస్లామిక్ ఎగ్జిబిషన్

ప్రవక్త బోదనలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించిన విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట,:



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమాతె రహమాన్ దరున్ జెలుమ్ ఉర్దూ మీడియం పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇస్లామిక్ఎగ్జిబిషన్ అందరిని ఆకట్టుకుంది. విద్యార్థినీ విద్యార్థులు మహ్మద్ ప్రవక్త బోధించిన బోదనలను ఆయన జీవన విదానాన్ని కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించి వీక్షకులకు వివరించారు. మహ్మద్ ప్రవక్త కాలం నాటి ఆహార అలవాట్లు, వివాహం, వస్త్రాదారణ, అంత్యక్రియల్లో జరిగిన మార్పులు నేడు పెరిగిన ఆడంబరాలతో జరుగుతున్న నష్టాన్ని చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ముఫ్తి అఫ్సార్ నోమాని బిఎ బిపెడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి నిజ జీవితంలో జరుగుతున్న మంచి చెడులను గమనిస్తూ మంచిని స్వీకరించి చెడును వదిలేయాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులచే ప్రదర్శనలు చేయించి ఈ ఎగ్జిబిషన్లో ప్రదర్శించినట్లు తెలిపారు. అన్ని మతాల వారు ఈ ఎగ్జిబిషన్ ను తిలకించి విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ముఫ్తి అబ్దుస్ నావి ఓసామా నోమాని, మౌలానా అబ్దుల్ వాసే సుమాయ, మౌలానా రఫీయొద్దీన్ అసాది, మౌల్వి ఫజ్లూర్ రహమాన్ లు పాల్గొన్నారు.



## ఉప్పల చారలబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం - రావిచెడు గ్రామంలో నిర్వహణ

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

ఉప్పల చారలబుల్ ట్రస్ట్, రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్, మరియు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో రావిచెడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో 285 మంది పేద ప్రజలకు షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. తరువాత, ట్రస్టు ద్వారా తాగిన మందులు అందించబడ్డాయి.ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్,ఆర్య వైశ్య సంఘం నాయకులు గంప శ్రీనివాస్ గుప్త, గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు తరచూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉప్పల చారలబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, డాక్టర్ ఉప్పల అఖిల్, వారి కుటుంబానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రమేష్, మాజీ ఎంపీటీసీ గోపాల్, వసంత, యాదయ్య, రంగయ్య, అమృతం పాండు, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, రామచంద్రయ్య, మార్చ శేఖర్, తిరుపతి, సందీప్, అబ్బు రమేష్, మహేందర్, వగ్గు మహేష్, సురిగిమల్ల శేఖర్, తుడుం శ్రీశైలం, గ్రామ పెద్దలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## భద్రాచల దేవస్థానం ముక్కోటి ఏకాదశి కరపత్రాలు, గోడ పత్రికలు ఆవిష్కరణ

- ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి




భద్రాచల దేవస్థానం ఈనెల 10న ఘనంగా నిర్వహించే వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి)కి సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రికలు, శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఆవిష్కరించిన ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 26సంవత్సరాల నుండి నిర్విరామంగా లక్షల మంది భక్తులచే రామకోటి లిఖింపజేస్తున్న ఆధ్యాత్మిక సేవను గుర్తించి నేడు భద్రాచల దేవస్థానం ముక్కోటి ఏకాదశి కరపత్రాలను, గోడ పత్రికలను ప్రతి సంవత్సరం పంపించడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. రాముని సేవకే అంకితమైన గొప్ప రామభక్తుడు అని కొనియాడారు. మూడు కోట్ల ఏకాదశులతో సమానమే ఈ ముక్కోటి ఏకాదశి అని అన్నారు.సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ ఉత్తర ద్వారా దర్శనం వల్ల కోటిపుణ్యాల ఫలితం కలుగుతుందన్నారు. రామకోటి రామరాజును మరో భక్త రామదాసుగా భద్రాచల దేవస్థానం గుర్తించడం అయన భక్తికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రామచంద్ర, దూబకుంట మైత్రాములు, రాచకొండ శ్రీనివాస్, కుమ్మరి మల్లేశం, బయ్యారం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## బలరాముడిగా శ్రీరాముడు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

పర్ణశాలలో వైభవంగా కొనసాగుతున్న ముక్కోటి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు మంగళవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారు బలరామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా ఆలయ అర్చకులు గర్భాలయంలోని స్వామివార్లకు ప్రత్యేక అభిషేక, పూజ కార్యక్రమాలు నిర్వహించి, ఉత్సవమూర్తులను బలరామ అవతారంలో అలంకరించి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిక పైకి తీసుకువచ్చి, బలరామ అవతారం లోని స్వామివార్లను దర్శన భాగ్యం చేసుకొనే అవకాశం భక్తులకు కల్పించారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మైదుకూరు వాస్తవ్యులు కే ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీరామ వనవాసం హరికథా కాలక్షేప కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వేదమంత్రోత్సరణలు, మంగళ వాయిద్యములు, సంపూర్ణ కోలాట బృందం వారి కోలాట నృత్యాల నడుమ స్వామి వారి తిరువీధి సేవ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాలలో ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు నరసింహాచార్యులు, నలదీగల నరసింహాచార్యులు, వెంకటాచార్యులు, భారద్వాజచార్యులు, శివ, రాము తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# గాంధీజీ విగ్రహం ఏర్పాటులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

/వెన్ రెడ్డి సంధ్య గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల అధ్యక్షురాలు
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల శాఖ సర్వ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు శ్రీమతి వెన్ రెడ్డి సంధ్యారాజు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. యానాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గాంధీ పార్క్ లో ఈనెల 18న ఏర్పాటు చేయనున్న గాంధీజీ విగ్రహ ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజి సూచించిన విజ్ఞానాన్ని ప్రజలందరికీ క్షేత్రస్థాయిలో అందేలా కృషి చేస్తామని చెప్పారు. సన్నాహక సమావేశంలో బాల గాంధీ వేషధారణ, చరకా ప్రదర్శన, 5 00 గాంధీజీ విగ్రహాల ప్రదర్శన ,సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల స్టాల్స్, మల్కం,యోగ లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని, వీటిని ఏర్పాటు చేయడానికి అందరి అభిప్రాయాన్ని సేకరించి చర్చించడం జరిగింది .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీబి కృష్ణారావు ,మండల అధ్యక్ష ,కార్యదర్శులు శ్రీమతి వెన్ రెడ్డి సంధ్యారాజు, డాక్టర్ ఉజ్జని మంజుల, కోశాధికారి పో ల్లోజుశ్రీలత , ఉపాధ్యక్షులు బొబ్బిలి సంధ్య మురళి. మరియు ప్రతినిధులు నీరజ ,జయ, పద్మావతి, ఝాన్సీ రాణి, మమత, రజిత ,ఐలమ్మ, రమాదేవి, అనూష, షామిని, సువర్ణ లక్ష్మి,, కీర్తన, నవనీత, శారద, భవాని ,మంజుల చందన, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# యువత వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

ఘనపూర్ గ్రామంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన వారోత్సవాలు

యువసేవ పురస్కారం అందుకున్న బుయ్యిని రాఘవేందర్ రెడ్డి (బాబి) ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద నీ ఆదర్శంగా తీసుకోవాలి మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడే దిశగా ముందుకు సాగాలి జాతీయ సాహిత్య పరిషత్ సంఘటన మంత్రి ప్రముఖ ఆధ్యాత్మికవేత డాక్టర్ భాస్కర యోగి విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):











వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలో ఘనపూర్ గ్రామంలో శివరామలింగేశ్వర స్వామి సన్నిధిలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన వారోత్సవాలు ఆలయ కమిటీ పిఎస్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.యువజన సంఘాల్లో పరిగి నియోజకవర్గం తాలూకా స్థాయిలో ప్రముఖుల చేతుల మీదుగా ఉత్తమ యువసేవ పురస్కారం బొయ్యిని రాఘవేందర్ రెడ్డికి మరియు ఉత్తమ కళాబృందంగా శంకర్ అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ భాస్కరయోగి విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ పగుడాకుల బాలస్వామి,ఆలయ కమిటీ చైర్మన్ ఘనాపూర్ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.భారతదేశ అవనిత్యన్ని ప్రపంచ దేశాలకు తెలియజేశాడు.మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతి దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది.మన భారతదేశం మరికొన్ని రోజుల్లో ప్రపంచంలో విశ్వ గురువుగా విరజిల్లుతుందని తెలియజేశారు. యువత పాశ్చాతా సాంస్కృతిని విడనాడి భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలని అన్నారు.ఆలయాల పరిరక్షణ హిందూ సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఘనపూర్ గ్రామ పెద్దలు హనుమంత రెడ్డి,వార్ల ఆంజనేయులు,రాఘవేంద్ర చారి, చీపిరి రాములు,రాఘవేందర్ గౌడ్, రామచంద్రయ్య,దండు ఆంజనేయులు,కొండ నర్సింలు, మల్లేష్,ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు చంద్రలింగం,కులకచర్ల మాజీ సర్పంచ్ జానకిరామ్,కృష్ణ, మైపాల్ గాదే,మల్లేష్,చీపిరి శ్రీనివాస్,వివిధ గ్రామాల యువజన సంఘ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేతన సవరణ చట్టానికి అనుగుణంగా

ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ లు, హెల్పర్ ల వేతనాలు పెంచాలి రెండవ రోజు చేస్తున్న హెపిసిఎల్ ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ ల సమ్మె కు, ఏఐటియుసి మద్దతు ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




వేతన సవరణ చట్టానికి అనుగుణంగా హెపిసిఎల్ ఇమాంపేట వద్ద పనిచేసే ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ లు, హెల్పర్ ల వేతనాలు పెంచాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.మంగళవారం ఆయిల్ ట్యాంకర్ ల డ్రైవర్ లు, హెల్పర్ లు రెండు రోజులుగా చేస్తున్న సమ్మె కు మద్దతు ప్రకటించి మాట్లాడారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వెహికల్ ట్రాన్స్పోర్ట్ రవాణా అసోసియేషన్ యాజమాన్యాలు తక్షణమే కార్మికులకు వేతనాలు పెంచాలని కోరారు. కార్మికులు హెచ్ పిసిఎల్ వద్ద సమ్మెకు దిగడంతో పెట్రోల్, డీజిల్ రవాణా నిలిచిపోయిందని తెలిపారు. ఆయిల్ ట్యాంకర్ ల డ్రైవర్ లకు రోజుకు 1000 రూపాయలు హెల్పర్ లకు రోజుకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలని తాము యాజమాన్యాన్ని కోరితే అందుకు ఒప్పుకోలేదని, హెపిసిఎల్ అధికారులు ఆయిల్ ట్యాంకర్ ల యజమానులు కలిసి కార్మికులను దెబ్బతీసే విధంగా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. యూనియన్ లో పనిచేసే కార్మికులను తొలగిస్తామని యాజమాన్యం బెదిరింపులకు పాల్పడుతుందని అన్నారు. తాము రెండున్నర సంవత్సరాల తరువాత వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తే ట్యాంకర్ ల యజమానులు అంగీకరించక పోవడం వలన తాము సమ్మె చేస్తున్నామని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు పెరిగి కార్మికులు ఆర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. తమ డిమాండ్ లు నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తామని వారు చెప్పారు. ఐక్య ఉద్యమాలతో వేతనాలు పెంచేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్మికులు చేస్తున్న సమ్మెకు ఏఐటియుసి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజా రాం, ఎఐటియుసి అనుబంధ సంస్థ హెపిసిఎల్ ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి బాబా, ప్రధాన కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, కోశాధికారి పిడమర్తి నాగరాజు, ఉపాధ్యక్షులు వెంకట నారాయణ, గౌరవ అధ్యక్షులు రాచకొండ సాయిబాబా, రాములు, నగేష్, లింగయ్య, ఉపేందర్, సైదులు, వెంకన్న, హలీం, బాబు, శివరాజు, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట ఐఎంఏ ఆధ్వర్యంలో పెంచిన ఓపి మత్తు డాక్టర్ల ఫీజులను వెంటనే విరమించుకోవాలి,

సిపిఐ (ఎం-ఎల్) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మోడెం మల్లేశం,
ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట పట్టణంలోని ఐఎంఏ డాక్టర్లు గత రెండు రోజుల క్రితం సమావేశమై ఓ పి సేవలకు 300 రూపాయల నుండి 400కు రూపాయలకు మత్తు డాక్టర్ల ఫీజు 2000 రూపాయల నుండి 2500 రూపాయలకు పెంచాలని నిర్ణయం చేయడం జరిగినది. ఇది నర్సంపేట ప్రాంత ప్రజలపై మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా ఉన్నది. ఇప్పటికే నర్సంపేట పట్టణంలోని డాక్టర్లు హాస్పిటల్ యాజమాన్యాలు ఆర్ఎంపీ డాక్టర్లతో రహస్య ఒప్పందాలు చేసుకొని వైద్యం కోసం వచ్చిన పేషంట్ల నుండి ఓ పి ఫీజు కింద 300 రూపాయలు టెస్టుల పేరుతో ఒక పేషెంట్ నుండి 1500 నుండి 2000 రూపాయలు ఒకవేల పేషంటును గనుక హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకుంటే ఒక రోజుకు బెడ్ చార్జ్ కింద 3000 నుండి 5000 రూపాయలు డాక్టర్ ఫీజు నర్స్ ఫీజు మెయింటెనెన్స్ ఫీజు ఇలా అనేక రకాలుగా చార్జీలు వేసి రోగి నుండి ఒక రోజుకు వేళల్లో గుంజు వేయడం జరుగుతున్నది. దానికి తోడు తమకు నచ్చిన మెడికల్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని, తమ ఇష్టానుసారమైన ఎమ్మార్పీ రేట్లను మందులపై ముద్రించుకొని, సుమారుగా ఒక పేషెంట్ నుండి మందులపైన మూడు వేల నుండి 5వేల ఐదువేల రూపాయల వరకు లాగటం జరుగుతున్నది. అలాగే చిన్న ఆపరేషన్ నుండి మొదలుకొని డెలివరీ గర్భసంచి ఆపరేషన్లకు 30 నుండి 50, 60 వేల వరకు రూపాయలు పేషెంట్ నుంచి లాగేసుకోవడం జరుగుచున్నది. నర్సంపేట పట్టణంలోని హాస్పిటల్లలోఎలాంటి కనీస సౌకర్యములు లేకుండానే కార్పోరేట్ స్థాయిలో ఫీజులను లాగి వేస్తూ ఉన్నప్పటికీ దీనిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించటం జరుగుచున్నది. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వం నుండి తీసుకున్న పర్మిషన్ కు విరుద్ధంగా తమ నర్సింగ్ హోమ్ లను నడుపుతూ రోగుల నుండి లక్షల రూపాయల్ని సొమ్ము చేసుకోవడం జరుగుచున్నది. మరోవైపున ఇప్పటికే నర్సంపేట పట్టణంలోని ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లలో హాస్పిటల్లో తీసుకుంటున్న ఫీజులు ఆకాశాన్ని అంటి ఉన్నప్పటికీ, మరోవైపున మళ్లీ ఓ పి తదితర చార్జీలను పెంచి పేషంట్ల నుండి ఇష్టానుసారంగా దోపిడి చేయుటకు నర్సంపేట ఐఎంఏ డాక్టర్లు సిద్ధపడుతున్నారు. కావున నర్సంపేట ఐఎంఏ డాక్టర్లు ఇప్పటికైనను పునరాలోచన చేసి ఓపి మత్తు డాక్టర్ల మరియు తదితర సేవల కోసం పెంచే ఫీజులను విరమించుకోవాలని కోరుతున్నాము. అలాగే సంబంధిత అధికారులు నర్సంపేటలోని నర్సింగ్ హోమ్ లలో తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న హాస్పిటల్స్ పైన, డాక్టర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ సమావేశంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి, జిల్లా నాయకులు కామ్రేడ్ భూమా అశోక్, కామ్రేడ్ రామచందర్, కామ్రేడ్ బర్ల గౌరయ్య పాల్గొన్నారు.

# కేశంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, షాద్ నగర్ సి.హెచ్.సి ఆసుపత్రికి అదనపు నిధులు మంజూరు చేయండి

– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ నియోజకవర్గంలోని 30 పడకల కేశంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి మరియు షాద్ నగర్ పట్టణంలోని 100 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రికి అదనపు నిధులు మంజూరు చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహని కోరారు.కేశంపేట్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 30 పడకల ఆసుపత్రికి అదనంగా 22.80 లక్షల రూపాయలు కేటాయించడం ద్వారా ఆసుపత్రి ఉపయోగంలోకి వచ్చేలా చేయవచ్చని చెప్పారు.షాద్ నగర్ లో నిర్మాణంలో ఉన్న 100 పడకల కమ్యూనిటీ ఆసుపత్రికి అదనంగా 5.31 కోట్లు కేటాయిస్తే, మార్చురి, మోడ్రన్ కిచెన్, మెకానికల్ లాండ్రి, కాంపౌండ్ వాల్, సీసీ రోడ్డు, పార్కింగ్ షెడ్, బయో మెడికల్ వెస్టేజి భవనం వంటి నిర్మాణాలు పూర్తి అవుతాయని వివరించారు.ఎమ్మెల్యే అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన మంత్రి, తక్షణమే అదనపు నిధులు మంజూరు చేయాలని హామీ ఇచ్చారు.కేశంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత, నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ఇది మరింత సుగమం అవుతుందని, భవిష్యత్తులో ఈ సేవలు ప్రజల కోసం కీలకమైనవి అవుతాయని తెలిపారు.

# ఈనెల 9 నుండి కోల్ ఇండియా మహిళ ఫుట్బాల్ పోటీలు

జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రఘునాథ్ రెడ్డి తాగూర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తారీకు నుంచి రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో నిర్వహించబోయే ఖేలే ఇండియా గేమ్స్ లో భాగంగా సౌత్ ఇండియా మహిళల అండర్ 13 ఫుట్ బాల్ ఛాంపియన్షిప్ గేమ్స్ కోసం తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఏడు జట్లు పాల్గొననున్నాయి. ఈ నెల 9వ తారీకు నుంచి ఐదు రోజులపాటు మొత్తం 15 మ్యాచులు నిర్వహించనున్నారు. ఆల్ ఇండియా ఫుట్బాల్ అసోసియేషన్ టెక్నికల్ టీం, అబ్జర్వర్లు పాల్గొననున్నారు. సుమారు 170 మంది ప్లేయర్స్,కోచులు మరియు సపోర్టింగ్ టీం పాల్గొనే ఈ ఈవెంట్ కి మందమర్రి సింగరేణి యాజమాన్యంతోపాటు క్యాతనపల్లి మున్సిపాలిటీ పాలక వర్గం గ్రౌండ్ మెయింటెనెన్స్, క్రీడాకారుల బస మొదలగు అన్ని విధాల సౌకర్యాలు ప్రభుత్వంతోపాటు దాతలు కల్పించనున్నారు.ఈ మెగా ఈవెంట్ ప్రారంభోత్సవానికి ఈ నెల 9వ తారీఖున పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ , జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విచ్చేయుచున్నారని జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పిన్నింటి రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గాదె రాజు, ఏఈ అచ్యుత్, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,గోపతి రాజయ్య, గాండ్ల సమ్మయ్య, ఒడ్నాల శ్రీనివాస్, డిప్పు శ్రీనివాస్,బెల్లం శ్రీనివాస్,వెంకట్ రెడ్డి,బోనగిరి రవీందర్, కుర్మ సురేందర్, రామ కృష్ణ,తదితరులు ఠాగూర్ స్టేడియం సందర్శించి ఈవెంట్ సన్నాహక పనులను పర్యవేక్షించారు.


# శేరిలింగంపల్లి జోన్ లో ఎమ్మెల్యే,అధికారులు, కార్పొరేటర్లతో మేయర్ ఆకస్మిక పర్యటన....

**శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 07 (ప్రజాగొంతుక):**





శేరిలింగంపల్లి జోన్ లో పలు ప్రాంతాల్లో మంగళవారం ఉదయం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డితో కలిసి చందానగర్ సర్కిల్, శేరిలింగంపల్లి సర్కిళ్లలో ఆకస్మికంగా పర్యటించారు. శేరిలింగంపల్లి జోన్ లో ఉన్న వార్డ్ ల వారీగా ఉన్న కాలనీలను పరిశీలించారు. సమస్యత్మకంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించి వెంటనే తగు చార్యులు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మియాపూర్ వార్డుకు సంబంధించి ఏంజెఎం పార్క్ మయూరి నగర్, మక్త పెద్ద కుడి చెరువు అలాగే పటేల్ చెరువు అవుట్లెట్ చందానగర్ వాటిలో మియాపూర్ పోలీస్ స్టేషన్ లైన్ అలాగే భవనీపురం నాలను పరిశీలించారు.శేరిలింగంపల్లి డివిజన్ లో వెజిటేబుల్ మార్కెట్ , లింగంపల్లి రైల్వే స్టేషన్, గోపీ చెరువును పరిశీలించారు.రూ. 4కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న అండర్ బ్రిడ్జి కల్వర్ట్ పనులను పరిశీలించి యుద్ధ ప్రాతిపదిగిన పనిని పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిదంగా శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్యకు యుద్ధప్రాతిపధకన శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రూ. 4 కోట్ల అంచనావ్యయంతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం నల్లగండ్ల కూరగాయల మార్కెట్ అభివృద్ధి, సుందరికరణ చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు, ప్రధానంగా విలువైన చెరువు స్థలాల సంరక్షణ, చెరువు కట్టల పటిష్టం, డ్రైనేజీ నీరు చేరకుండా డైవర్షన్ ఛానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు అదేవిధంగా వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రోగాల బారిన పడకూడదని సూచించారు. అనంతరం గచ్చిబౌలి వైపు వెళ్లే వాహనదారులు గుల్మోహర్ పార్క్ సిగ్నల్ వద్ద ఎదురుకుంటున్న ట్రాఫిక్ సమస్యను పరిశీలించి రోడ్డు విస్తరణ చేసి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు అనంతరం జోనల్ కార్యాలయం ఎదురుగ నూతనంగా చేపట్టిన ప్రధాన రహదారి రోడ్డు వైడ్నింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సర్కిల్ 20 ముకుంద రెడ్డి అలాగే సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి ఈ ఎన్ సీ భాస్కర్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు ఎస్ సీ శంకర్, ఈఈ దుర్గా ప్రసాద్, ఈఈ రాజు డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి.... జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డిని కోరిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది జనవరి 07 (ప్రజాగొంతుక) :

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారానగర్, రాజీవ్ గృహకల్ప, గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ పలు కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం కొరకు, పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలనీ కోరుతూ జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి ని మంగళవారం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కోరుతూ వినతి పత్రం అందజేశారు. జోనల్ కమీషనర్ గారితో మాట్లాడుతూ..డివిజన్ లోని పలు చోట్ల సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరి కొన్ని చోట్ల చాలా ఏళ్ల క్రితం వేసిన రోడ్లు దెబ్బతినడం సమస్య తీవ్రతరంగా ఉన్నందున ఆయా కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం అత్యంత అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ ఉన్నారు.

# ఆర్థిక సంక్షోభంలోను ప్రజా ప్రభుత్వంలో అర్హులకు ఆగని పథకాలు

ఒకే రోజు 1.50 కోట్ల చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో (రాజమోని. రవీందర్ గౌడ్)









షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు గత పదేళ్లలో రాష్ట్రం అప్పులో ఉబీలో నెట్టి, దివాళా తీసిందని మండిపడ్డారు. మంగళవారం, ఆయన క్యాంపు కార్యాలయంలో కేశంపేట్ మరియు కొందుర్గ్ మండలాలకు సంబందించిన 136 మందికి ?1,36,15,776 విలువైన కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను, అలాగే 30 మందికి ?13,93,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి లబ్దిదారులకు సమానమైన లబ్ధి చేకూరుస్తారని తెలిపారు. గత ప్రభుత్వంలో పథకాలు తమ రాజకీయ లబ్ది కోసం అమలు చేసినట్టు పేర్కొన్నారు.ఎమ్మెల్యే , ఒకే రోజు దాదాపు 1.50 కోట్ల పైచిలుకు చెక్కులను పంపిణీ చేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల్లో ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వొద్దని సభ ముఖంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్దిదారుల కుటుంబ సభ్యులు, అధికారుల సహా అనేక మంది పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రంలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్న మరో కిరణాలు దినపత్రిక,టీజీ9 ఛానల్ నూతన క్యాలెండర్ ను బచ్చన్నపేట ఎమ్మార్వో ప్రకాష్ రావు డిప్యూటీ తాసిల్దార్ ఫణి కిషోర్, మరియు బచ్చన్నపేట ఎస్సై ఎస్ కె, హమీద్ చేతుల మీదగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగిందిఈ కార్యక్రమంలో, బచ్చన్నపేట మరో కిరణాలు రిపోర్టర్ అల్వాల్ రాజు, ఎండి సలీం, సురేష్, చంద్రశేఖర్, కుమారస్వామి, అల్వాల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన మాజీ ఎంపిటిసి రవి గౌడ్



ప్రజా గొంతుక బోడుప్పల్ డివిజన్ 7 జనవరి 2025 బోడుప్పల్ డివిజన్లోని దేవేందర్ నగర్ కాలనీలో సంజీవ అనే వ్యక్తి గత 30 సంవత్సరాల నుంచి మంగళ షాప్ నడిపిస్తున్నాడు. ప్రస్తుతం ఆయన నడిపిస్తున్న మంగళ షాపును మరింత వెడల్పు చేసుకోవడానికి చుట్టూ పిల్లర్లు వేసి ఇల్లు కడుతున్నాడు. సంజీవ వెనుక భాగంలో జిమ్ము ఉంది. ఎదురుగా దేవాలయాలు ఉన్నాయి. కాలనీవాసులందరూ ఏకపక్ష నిర్ణయంగా పిల్లలు వేసి కట్టడానికి సంజీవ కు ఎలాంటి అనుమతి లేదని ఒకవేళ కట్టాలని గనుక నిర్ణయించినట్లయితే ఉన్న షాపు కూడా తీసేయడం జరుగుతుందని కాలనీవాసులందరూ హెచ్చరించారు. అట్టి విషయమై గత నెల రోజులుగా కాలనీవాసులకు మంగళ షాప్ సంజీవ కు ఘర్షణ జరుగుతుంది. కాలనివసూలు అభిప్రాయం ఏంటంటే ఇది గతంలో లేఅవుట్ లో లేదు. కాలనీ వాసులకు మంచికి చెడుకైన మంగళి వారు ఉండాలని అప్పుడు అనుమతి ఇవ్వడం జరిగింది కాబట్టి షాప్ వరకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు అలా కాకుండా షాప్ ని వెడల్పు చేసి పిల్లలు వేసి కడితే మాత్రం మేము ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకొని లేదని కాలనీవాసులు వాపోయారు. విషయం తెలుసుకున్న బోడుప్పల్ మాజీ ఎంపీటీసీ పొన్నం రవి కాలనీకి చేరుకొని ఇరు వర్గాల వాదనలు విని సమస్యను తెలుసుకొని ఇరువర్గాలను ఒకచోట చేర్చి సమస్య పరిష్కారానికి మార్గాన్ని చూద్దామని హామీయడంతో సమస్య సద్దు మణిగింది.

# సమన్వయం తోనే అభివృద్ధి



ప్రజా గొంతుక ప్రతినిధి:-మక్తల్:-07-01-2025నారాయణపేట జిల్లా మాగనూరు మండలం మంది పల్లి గ్రామంలో మున్నూరు కాపు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కన్వీనర్ బండి శివరాం రెడ్డి మరియు కో కన్వీనర్ పెద్దలు బండి గోపాల్ రెడ్డి గట్టు రాఘవరెడ్డి మరియు మందిపల్లి గ్రామ మున్నూరు కాపు పెద్దల సమక్షంలో మాగ నూర్ మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాగనూరు మండల అధ్యక్షులు దొడ్ల ఆంజనేయులు మండల ఉపాధ్యక్షులు మేన్ గడ్డ గోపాల్ రెడ్డి మాగనూర్ మండల ప్రధాన కార్యదర్శి మున్నూరు రఘునాథ్ రెడ్డి మండల కార్యదర్శి మేన్ గడ్డ నాగుల్ రెడ్డి గ్రామ అధ్యక్షులు మేన్ గడ్డ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులు దొడ్ల ప్రహ్లాద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మేన్ గడ్డ సుధాకర్ రెడ్డి గ్రామ కార్యదర్శి సతీష్ రెడ్డి కోశాధికారి మెయిన్ గడ్డ జనార్దన్ రెడ్డి సలహాదారులు నరసింహులు రెడ్డి మెయిన్ గడ్డ వెంకట్ రెడ్డి చిన్నయ్యల రాజు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# బీజేపీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడుశాంతి భద్రతలు పరిరక్షించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని బిజెపి జిలా నాయకులు అందుగుల ఎడుకొండలు అనారు మంగళవారం బీజేపీ కార్యాలయం పై జరిగిన దాడితో విఫలమైన విషయాన్ని చాలా స్పష్టంగా ప్రత్యక్షంగా చూస్తున్నామని హెూం మినిస్ట్రీ ని చేతిలో ఉంచుకుని బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ గుండాలు కర్రలతో దాడికి పాల్పడుతుంటే ఆనందంగా తిలకిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇంత వరకు స్పందించకపోవడం చాలా శోచనీయం అనారు



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధర్నా పేరు మీద బిజెపి కార్యాలయం పై దాడి చేయడం జరిగిందని వెంటనే దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులకు అరెస్టు చేయాలనారు ఎవరైనా ప్రశ్నిస్తే మాట్లాడితే దాడులు చేయడం అలవాటుగా మారిందినారు.కాంగ్రెస్ పార్టీకి దాడికి ప్రతి దాడి తప్పదని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మీద దాడి చేస్తామని బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడిస్తాము అని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాను మరియు దాడి చేసిన నాయకులకు వెంటనే అరెస్టు చేయాలి. హత్యాయత్నం కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,కేసిరెడ్డిపల్లి గ్రామంలో బొడ్డు రమేష్ భార్యా బొడ్డు సాత్విక అకాల మరణం చెందినందుకు వారి కుటుంబాన్నిమాజీ సర్పంచ్ మల్లవరం దివ్య అరవింద్ రెడ్డి పరామర్శించి వారికి ఆర్థిక సహాయం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండాలని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్, నీల మధు, రామ చంద్రు, మామిడాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.